

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 287

బుధవారం 22-1-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 7 నయాపైసలు

కవిరాజ్ ఎన్. ఎన్. సేనీవారి
* జసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్.
కలకత్తా - 1.

చైనా ప్రధాని వస్తున్నందువల్ల పాకిస్తాన్ చేస్తున్న హంగామే

కాశ్మీర్‌పై ఫిర్యాదు అంతర్యం: భారతప్రతినిధి చక్రవర్తి వ్యాఖ్య

సమితివర్గాలలో నిరుత్సాహం: భారత్ వ్యవధికోరే సూచన

ఐక్యరాజ్యసమితి, జనవరి 21:

భద్రతామండలి సమావేశాన్ని వెంటనే జరిపించడానికి తగిన విపరీతం ఏమీ కాశ్మీర్‌లో జరగలేదని, ఇప్పుడు ఎందుకు పాకిస్తాన్ ఈ ప్రయత్నం చేస్తున్నదో తనకు అర్థంకాకుండా వున్నదని సమితిలో భారత ప్రధాన ప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి నిన్న ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

పాకిస్తాన్ ఈ ఎత్తును పాశ్చాత్య రాజ్యాలు అంతగా హర్షించక పోయినా, ఆ దేశం గట్టిగా పట్టుబడితే శుక్రవారంనాడు మండలి సమావేశాన్ని జరిపించడానికి వారు సిద్ధం కావచ్చునని తెలుస్తున్నది.

మండలి సమావేశాన్ని అర్థిస్తూ పాకిస్తాన్ వ్రాసిన ఉత్తరాన్ని తాను ఇంకా చదవలేదని, అందువల్ల దానిపై ఇప్పుడు ఎటువంటి వ్యాఖ్యానమూ చేయనని శ్రీ చక్రవర్తి అన్నారు.

"ఇప్పుడు ఈ ఉత్తరం కొత్త విషయం ఏమీ లేకపోతే - అది అట్లాగే కన్పిస్తున్నది. భారత దేశం వ్యవధిని కోరకపోవచ్చు. కాని కొత్త సంగతి ఏదన్నా వుంటే తప్పకుండా వ్యవధి కోరుతుంది' అని విశదం చేశారు.

పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ జఫ్రుల్లా ఖాన్ మండలి సమావేశాన్ని అభ్యర్థించిన కొన్నిగంటలలోపలే శ్రీ చక్రవర్తి ఈ విషయమై గోష్ఠి జరిపారు. "కాశ్మీర్‌లో మత సంబంధాలకు సంబంధించిచూస్తే, ఇది చాలా విషమముహూర్తం; పైగా ఇందువల్ల జరిగేది ఏమీ లేదు. కొంత అపప్రచారం జరగడం-మరికొందరి మరదాలకు కారణం కాకపడంతప్ప ఇందువల్ల జరిగేది ఏమీలేదు.'' అన్నారు.

ఇప్పుడు పాకిస్తాన్ మండలి ఈ సమావేశాన్ని ఎందుకు కోరివున్నదో వివరిస్తూ శ్రీ చక్రవర్తి ఈ సందర్భంలో తమ కొన్ని అభిప్రాయాలను ఇట్లా వ్యక్తం చేశారు 'పాకిస్తాన్ ఇప్పుడు ఈ సమావేశాన్ని ఎందుకు కోరుతున్నదో కొంత ఊహించవచ్చు. భారత దేశానికి అమెరికా సైనిక సహాయం చేయడం అదేశానికి ఇష్టంలేదు. అందువల్ల అమెరికాను నిరుత్సాహ పరచడానికి ఈ ఎత్తు వేసి వుండవచ్చు. చైనాను ఎదుర్కోడానికి ఏర్పరుస్తున్న సంకీర్ణ వ్యవస్థను పాడుచేయడానికి ఈ ఎత్తు వేసి వుండవచ్చు. ఆయుధాలతో, కాశ్మీర్‌పై గట్టితనం చూపవచ్చు అని పాకిస్తాన్ వాదించాలనుకుంటూ వుండవచ్చు కాని నిజం ఆలోచిస్తే చైనా ప్రమాదం మూలంగా భారతదేశం కాశ్మీర్ విషయంలో గట్టిగా వుండటమేలేదు. దీనితోడు చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్‌లై పాకిస్తాన్‌కు వస్తున్నారు. ఆయన మెహర్బాణీగా పాకిస్తాన్ ఇప్పుడు ఈ సమస్యను కదుపుతున్న ఆశ్చర్యం లేదు.''

భారత ప్రభుత్వం కాశ్మీర్‌ను కలుపుకోడానికి ప్రయత్నం చేస్తున్నది గనుక ఇప్పుడు ఈ సమస్యను మండలి ముందుకు తీసుకురావలసి వచ్చిందని శ్రీ జఫ్రుల్లా ఖాన్ అంటున్నారు. అందుకు మీరు ఏమి చెబుతారు అని అడుగగా శ్రీ చక్రవర్తి ఇట్లా సమాధానం చెప్పారు: ఇందులో పెద్ద విశేషం ఏమీలేదు. ఒక చిన్న వ్యవహారం, ఇప్పుడు కాశ్మీర్‌నుంచి పార్లమెంటుకు సభ్యులను నియమించడం జరుగుతున్నది. ఇకనుంచి సూటిగా ఎన్నుకోడానికి ఈమార్పు జరుగుతోంది. ఇంతకి కాశ్మీర్ భారతదేశంలో భాగం అది మారనిదే అందులో మార్పులేదు.''

పవిత్రకేశం ఉదంతం దగ్గరనుంచి పాకిస్తాన్ పాగిస్తున్న దుష్ప్రచారాన్ని గూర్చి గూడా శ్రీ చక్రవర్తి ఈ సందర్భంలో మాట్లాడారు. అయన ఇట్లా అన్నారు: "హజ్రత్‌బల్ మసీద్‌లోని మహమ్మద్ ప్రవక్త పవిత్రకేశం దొంగిలింపబడిన తర్వాత పాకిస్తాని పత్రికలు ప్రజలను రెచ్చగొడుతూ మోరమైన వ్రాతలు వ్రాశాయి. పాకిస్తాన్ నాయకులు గూడా విష్ప్రకటనలు చేశారు. దీనిలో తూర్పు పాకిస్తాన్‌లో అల్లరులు ప్రారంభమైనాయి. ఈ అల్లరులు జరిగిన ప్రాంతాలు కలకత్తాకు 40 మైళ్ల దూరంలో వున్నాయి. తూర్పు పాకిస్తాన్‌నుంచి జనం కాందిశీకులై పారిపోయి వచ్చి మకు కలిగిన ఉపద్రవాన్ని గూర్చి చెప్పకున్నారు. ఈ గోలలో కలకత్తాలో అల్లరులు అరంభమైనాయి. అది తప్పదని, అందుకే మా ప్రభుత్వం వాటిని నిర్దాక్షిణ్యంగా అణిచివేసింది. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ పాకిస్తాన్ అధ్యక్షునికి సమస్యను విజ్ఞప్తిచేసి గూర్చి విజ్ఞాపనం చేశారు. ఇప్పుడు ఈ పరిస్థితిలో పాకిస్తాన్ ఎందుకు మండలి ఈ సమావేశాన్ని కోరుతున్నదో అర్థం కాకుండా వుంది.''

మండలి సమావేశం జరగాలని పాకిస్తాన్ చేసిన అభ్యర్థనను ఎవ్వరూ హర్షించడం లేదు. అయినా ఈ సమావేశం ఈ వారం చివరలోనో, వచ్చేవారం మొదట్లోనో జరుగుతుందని అభిజ్ఞులు భావిస్తున్నారు.

పాకిస్తాన్ ఇప్పుడు ఈ సమస్యను లేవనెత్తడం మిత్రరాజ్యాలతో, ముఖ్యంగా అమెరికాతో చర్చిస్తున్నట్టు. ఈ వారంలో ఈ సమావేశాన్ని జరిపించాలని కోరుతున్నారట. అయిన ఆ రాజ్యాలు పాకిస్తాన్‌ను నిరుత్సాహపరుస్తున్నవి, ప్రోత్సాహపరుస్తున్నవి ఇంకా తెలియడంలేదు.

ఈ సమావేశానికి తాము వ్యతిరేకులం కాదని అమెరికా వర్గాలవారు అంటున్నారు. కాని కొంతమంది పాశ్చాత్య ప్రతినిధులలో ఈ సమావేశాన్ని గురించి ఎటువంటి ఉత్సాహము కన్పించడంలేదు.

కాని పాకిస్తాన్ గట్టిగా కోరినప్పుడు ఈ సమావేశం శుక్రవారంనాడు జరగవచ్చునని తెలుస్తున్నది.

మండలి ఎజెండాలోవున్న ఏ విషయంపిద చైనా చర్చ జరగాలని, అందుకు సంబంధించిన పార్టీలలో ఎవరుకోరినా, సమావేశం జరిపించడం మామూలుఅని అంటున్నారు.

అయితే ఈ వ్యవహారంలో భారతదేశం వ్యవధిని కోరేట్లయితే, ఈ మండలి సమావేశానికి ఎవరైనా భారత్‌నుంచి సందేశం వచ్చేలా అట్లా కోరితే, అప్పుడు ఈ తేదీ వాయిదా పడగల అవకాశం వున్నదనిగూడా అభిజ్ఞులు పేర్కొంటున్నారు.

మరికొన్ని వివరాలు

శ్రీ చక్రవర్తి పత్రికా విలేఖరులతో గోష్ఠిలో ఇంకా ఈ క్రింది విషయాలు తెలియజేశారు:

''అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా, జనరల్ టైలర్‌లు ఉపఖండానికి వెడతారన్న వార్తలు బయల్వెడలి సందర్భంలో పాకిస్తాన్ కాశ్మీర్ సరిహద్దుల్లో నానా హంగామాచేసింది. యుద్ధ విరమణ రేఖవద్ద గల్లంతు మొదలుపెట్టింది. ఆ తర్వాత పాకిస్తాన్ ఇంకోనాదం మొదలు పెట్టింది. భారతదేశం యుద్ధవిరమణ సరిహద్దుపాడుగునా సైన్యాలను సమీకరిస్తున్నదని, అందువల్ల శాంతికి ప్రమాదం వస్తున్నదని ప్రచారం ప్రారంభించింది. సమితి పరిశీలకులు ఈ సంగతి పరిశీలించారు. పరిశీలించి పాకిస్తాన్ ఆరోపణలు అబద్ధాలని తెల్పారు. ఈ లోగా జనరల్ టైలర్ భారత పాకిస్తాన్‌లకు బయలుదేరి వెళ్లారు. అప్పుడు పాకిస్తాన్ భారతదేశం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో గల్లంతు మొదలుపెట్టింది. ఆ అనంతరం ఇప్పుడు పవిత్రకేశం ఉదంతం తర్వాత మత కలహాలే అజేశంలో ప్రారంభించ బడినాయి.''

1949-50 లో గూడా జమ్ము కాశ్మీర్ ప్రతినిధులను పార్లమెంటుకు ఎన్నుకోవడం జరుగుతుందని భారతప్రభుత్వం ప్రకటించినప్పుడు గూడా పాకిస్తాన్ ఇట్లాగే ఫిర్యాదు చేసింది.

కాశ్మీర్‌పై మండలికి పాకిస్తాన్ పిర్యాదు

కరాచీ, జనవరి 21:

వివాదగ్రస్థప్రాంతాన్ని కలుపుకోడానికి భారత్ తీసుకొంటున్న చర్యల ఫలితంగా కాశ్మీర్‌లో ఏర్పడిన "సమస్య పరిస్థితి"పై చర్చించేందుకు భద్రతామండలి సమావేశం వెంటనే జరగాలని పాకిస్తాన్ అభ్యర్థించింది.

ఈ సందర్భంగా పాక్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ ఫికార్ అలీ భుట్టో భద్రతామండలి అధ్యక్షునికి లేఖ వ్రాశారు. మండలి సభ్యులకుకూడా అది అందజేయబడింది.

విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న సాయంకాలం హటాత్తుగా విలేఖరులను సమావేశపరిచి లేఖసారాంశం చెప్పి వెళ్లిపోయారు. లోగడవలె ఈసారి కూడా భారత విలేఖరులను పిలువలేదు.

కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ అక్టోబర్ 3 వ తేదీన ప్రకటన చేసిన అనంతరి పరిణామాలు హజ్రత్‌బల్, కిష్ట్వార్‌లలో దురన్యాయాల పిమ్మట రాష్ట్రంలో జరిగిన నిరంకుశ చర్యలు, కలకత్తాలోను, పశ్చిమ బెంగాల్ జిల్లాలలోను పశ్చిమబెంగాల్ జిల్లాలలోను పెద్ద పెట్టున జరిగిన లూటీలు, దహన చర్యలు "ఆజాద్" కాశ్మీర్‌లోను, పాకిస్తాన్ అంతటా మహోద్రిక్త పరిస్థితిని రేపిట్టాయని ఆరోపిస్తోన్నది.

ఈ ఘటనల ఫలితంగా భారత్-పాకిస్తాన్ సంబంధాలు మరీ అధ్వాన్నమైనవటూ ఇంకా యిలా తెలియజేసింది:

జమ్మూ, కాశ్మీర్‌లో భారత్ అనుసరిస్తున్న ప్రమాదకర విధానాలను ఐక్యరాజ్య సమితి శాంతియుత విధానాలద్వారా అరికట్టగలదని నిరూపించబడనివుక్కంలో, కాశ్మీర్ ముస్లిముల భారత ముస్లిముల పక్కునను ఢిల్లీ గౌరవించేటట్టు చేయనివుక్కంలో పాకిస్తాన్ లెగించి ఇతరమార్గాలు అవలంబించగలదని బెదిరించిందికూడా.

జఫ్రుల్లా వివరణ

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్, జనవరి 20: ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ విలేఖరులతో ముచ్చటిస్తూ కాశ్మీర్‌పై చర్చకు భద్రతా మండలి సమావేశం ఈ వారాంతంలోగానే జరగవచ్చునన్నారు. పాకిస్తాన్ తరఫున వాదించేందుకై విదేశాంగమంత్రి శ్రీ భుట్టో న్యూయార్క్ రాగలరని తానాశిస్తున్నానని కూడా అయన అన్నారు.

మండలికి యిచ్చిన హామీలను, కాశ్మీర్ ప్రతిపత్తిపై మండలి తీర్మానాలను అతిక్రమించవలదని భారత్‌కు చెప్పడమే మండలి సమావేశం కోరడంలో ఉద్దేశమై వున్నదన్నారు. కాగా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఏదో ఒక మార్గం కనుగొనబడాలని కూడా పాకిస్తాన్ ఆశిస్తున్నదన్నారు.

ఒక పరిస్థితి ఏర్పడినప్పుడు పాకిస్తాన్ తన దళాల ఉపసంహరణ ప్రారంభించగలదని, అటు పిమ్మట ఉభయపక్షాలు తమ తమ దళాలను మరలించి సైనికంగా ఎవ్వరూ లాభదాయక స్థితిలో లేకుండా చెయ్యదగునని సమితి సంఘం నిశ్చయం చేసిందన్నారు.

సమితి ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహం యొక్క నివేదికనుకూడా మండలి పరిశీలించి వుండలేదని చెప్పారు.

పాక్-భారత్ సరిహద్దులో తిరిగి సంఘర్షణలు జరిగే అవకాశం వున్నదను కొంటున్నారా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఉభయ పక్షాల మధ్య పరిస్థితి కొంత శీఘ్రంకావడం తప్పితే మరేమీ కన్పించడం లేదన్నారు.

'ప్లెబిసైట్' గురించి మీరు ప్రస్తావించవలేదేమి? అని అడుగగా కావాలనే ఆ సంగతితేలదని, కాశ్మీర్ భవిష్యత్తును కాశ్మీర్ ప్రజలే నిర్ణయించుకోవాలని పాకిస్తాన్ నాటివలె నేడు కూడా అభిప్రాయ పడుతున్నదని, భారత్ వైఖరే మారిందని శ్రీ జఫ్రుల్లాఖాన్ అన్నారు.

కొద్ది వారాలక్రితం భారత ప్రభుత్వము కాశ్మీర్ ప్రధానీ కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చెయ్యడానికి చర్యలు తీసుకొంటున్నట్లు ప్రకటించారని, ఇది మండలికి యిచ్చిన హామీలకు మండలి తీర్మానాలకు విరుద్ధమని అయన విమర్శించారు. మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశం పోవడం పై జరిగిన ఆందోళన విపరీతత్వంవల్ల వ్యక్తిరేకత ప్రకటించబడేమేనని అయన వ్యాఖ్యానించారుకూడా:

మండలి తొలి సమావేశాల ఫలితంగా కాశ్మీర్ సమస్యపరిష్కారం చర్యలు నిలిచిపోవచ్చునని, అయితే ఇంతమాత్రంచేత పాకిస్తాన్ సంతృప్తి చెందదని శ్రీ జఫ్రుల్లాఖాన్ అన్నారు. మొత్తం సమస్య పరిష్కారానికూడా ప్రయత్నం జరుగవలె నన్నారు.

మధ్యప్రాచ్య దేశాలకు అమెరికా అభయం

సరాక్రమణ జరిగితే ఊరుకోమని వెల్లడి

వాషింగ్టన్, జనవరి 21: మధ్య ప్రాచ్య దేశాలపై పరరాజ్యమైనా ధురాక్రమణ జరిపితే అమెరికా చూస్తూ నిలబడదని అమెరికా రాజకీయ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ అలెక్సిస్ జాన్‌సన్ గత రాత్రి ఇక్కడ వెల్లడి చేశారు.

మధ్యప్రాచ్య దేశాలవారు తమ సహాయాన్ని లెక్క చెట్టుకోవచ్చునని అయన సమీప ప్రాచ్యదేశాలకు సంబంధించిన అమెరికా విధాన పరిశీలక బృందాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.

మధ్యప్రాచ్య దేశాలలో ఏదో ఒకదానిలో మాత్రమే సంబంధాలు ఉంచుకునే విధానాన్ని అమెరికా పాటించజాలదని మొత్తం మధ్యప్రాచ్య ప్రాంతంలో అమెరికా తుల్యసంబంధాలను నిలబెట్టుకోవలసి ఉన్నదని అయన తెల్పారు. అమెరికా మధ్యప్రాచ్యవిధానంలో అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ ఎటువంటి మార్పులను తలపెట్టటంలేదని, అయితే రాజకీయంగా కటువైఖరిని అవలంబించటంలో కల ప్రమాదాలను అయన గుర్తించారని గూడా శ్రీ జాన్‌సన్ చెప్పారు.

ఇజ్రేల్ హెచ్చరిక

అరబ్ రాజ్యాలు తీసుకోదలచిన వ్యాయరిరుద్ధమైన చర్యలను ఇజ్రేల్ అడ్డగిస్తుందని, తన ప్రధానపాత్రను నిలిపివుంచుకుంటుందని ఇజ్రేల్ ప్రధాని శ్రీ లెవిఎష్కోల్ వేదు హెచ్చరికచేసినట్టు జెరూసలెంనుండి వార్త వచ్చింది.

కైరో అధినాయకసమావేశంలో అరబ్ రాజ్యాధినేతలు తీసుకున్న నిర్ణయాలనుగూర్చి వచ్చిన వార్తలపై అయన పార్లమెంటులో వ్యాఖ్యానించారు.

అరబ్ వాయకులు 'ఇజ్రేల్ నిటివకాన్ని విత్రవరచేసే మార్గాలను' గూర్చి చర్చించారని అయన అన్నారు.

ఇజ్రేల్ ఈ ఏడాది కివెరెట్ సరస్సునుండి తనపంతు జలాలను మళ్ళించుకోవటం ప్రారంభిస్తుందని, ఆరబ్‌లు 1955 లో త్రోసిపుచ్చిన సమైక్య ప్రాంతీయపథకంక్రింద నిర్ణయింపబడిన పరిమితులోపల జలాలనే మళ్ళిస్తుందని అయన ప్రకటించారు.

ఉపరాష్ట్రపతి మద్రాసుకు రాక

మద్రాసు, జనవరి 21: ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నెలిమధ్యాహ్నం ఢిల్లీనుండి ప్రత్యేక ఐ. ఏ. ఎఫ్. వైకౌంట్ విమానం 'పుష్పక్‌లో' ఇచ్చటకు వచ్చారు. అయన మద్రాసురాష్ట్రంలో అయిదురోజులు పర్యటిస్తారు. ఉపరాష్ట్రపతివెంట పెట్రోలియం, రసాయనిక శాఖలమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ వచ్చారు.

ఉపరాష్ట్రపతి విమానంనుండి దిగిరాగానే గవర్నర్ శ్రీ విష్ణురామేఢీ, రాష్ట్ర అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ పి. కక్కన్ అయనకు పూలదండలు వేశారు.

గవర్నర్ రోపాటు అయన కారులో గిండీలోని రాజభవన్‌కు వెళ్ళారు. నేటిరాత్రి అయన రైట్లో కారైకూడి వెళ్తారు.

రాష్ట్రాలమధ్య పొగాకు దిగుమతిపై ఆమ్మకంపన్ను

కేంద్ర నిషేధ సంఘం

నిటూర్ శ్రీనివాసరావు నియామకం

న్యూఢిల్లీ, జనవరి 20: అనితిని అరికట్టేందుకు ఉద్దేశించిన కేంద్ర నిషేధ సంఘానికి అధ్యక్షుడుగా మైసూర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ నిటూర్ శ్రీనివాసరావును భారత ప్రభుత్వం నియమించింది.

ఫిబ్రవరి ఒకటవతేదీలోగా ఈ సంఘం కార్యనిర్వహణకు ఉపక్రమిస్తుంది.

లంచగొండులపై ఫిర్యాదులు ప్రభుత్వోద్యోగులతో అనితిరాహిత్యంపై ఆరోపణలు వెంటనే పరిశీలించబడేందుకు, దోషులను శిక్షించేందుకు ఈ సంఘం కృషిచేస్తుంది.

అన్ని మంత్రిత్వశాఖలనుంచీ, ప్రభుత్వ సంస్థలనుంచి స్థితిగతులను తెలుసుకొనే అధికారంకూడా దీనికి వున్నది. ప్రభుత్వ కార్యక్రమ నిర్వహణలను మార్పులను సలుపుటం ఇది సూచించుటకు.

ప్రతి సంవత్సరం ఒకనివేదికను ఈ సంఘం రేడియాంగశాఖకు అందజేస్తుంది. ఆ నివేదికను పార్లమెంటుకు అందజేస్తారు.

న్యూఢిల్లీ, జనవరి 20: రాష్ట్రాలమధ్య పొగాకుపన్ను చట్టంకింద దిగుమతి చేయబడిన పొగాకుమీద అమ్మకపుపన్ను విధించటం రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగంలోని 301 వ అధికరణ హామీయిస్తున్న అంతరాష్ట్ర వ్యాపార స్వాతంత్ర్యానికి దానివల్ల భంగం కలుగుతున్నదని ప్రకటిస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు నిన్న ధృవపరచింది.

పొగాకు వ్యాపారస్థులు రిట్ దరఖాస్తులను అనుమతిస్తూ చెల్లుబడిదారు ఒక శాసనంద్వారా పొరపాటున చెల్లించబడిన పన్నును వాపసు చేయవలసినదిగా హైకోర్టు ఉత్తరువుచేసింది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టును వ్యతిరేకించి దాఖలుచేసిన అప్పీళ్లను కొంతవరకు అనుమతించిన ఏడు అప్పీళ్లను సుప్రీం-సుప్రీంకోర్టు కొట్టివేసింది.

నెహ్రూతో కామరాజ్ దీర్ఘమంతనాలు

న్యూఢిల్లీ, జనవరి 21: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొని ఆయనతో దాదాపు 45 నిమిషాలపాటు చర్చలు నాగించారు.

ఆ తర్వాత వి తిలేఖరులతో మాట్లాడుతూ తాను శ్రీ నెహ్రూతో అనేక విషయాలనుగూర్చి చర్చించానని, అందులో కేంద్ర మంత్రివర్గ నిర్మాణ సమస్యగూడా వున్నదని శ్రీ కామరాజ్ తెల్పారు.

కేంద్రంలో శ్రీ లాల్‌బహదూర్ చేపడ్డాని గూర్చి ప్రశ్నలకు అయన సరిగ్గా సమాధానం చెప్పలేదు. ఆ శాస్త్రి కేంద్రంలో చేరుతారా? నియామకాలపై ప్రకటన ఎప్పుడు వెలువడుతుంది? మొదలైన ప్రశ్నలకు అయన పట్టించుకోలేదు.

శ్రీ నెహ్రూ ఆరోగ్యం బాగావున్నదని, అయన బాగా వ్యవస్థంగా కన్పించారని కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు.

దలైలామా సోదరుడు లాబ్సాంగ్‌శాంచెన్ ఆస్ట్రేలియాలో తన స్నేహితుడైన హెన్రీక్ హారర్‌తో ఇటీవల ఇష్టాగోష్ఠి జరుపుతున్న దృశ్యం. శాంచెన్ లండన్‌కు, న్యూయార్క్‌కు కూడా త్వరలో వెళ్ళుతున్నారు. —(యు. పి. ఐ.)



ప్రత్యేకతలో చేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT. (P) 633 TL Greens Advtg

వర్గప్రకటనలు

కావలెను

వెలకు 120 రూ॥నుండి 220రూ. జీతములు గం॥ టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటుస్టేషనుమాస్టర్లుగను, P.U.C. S.S.L.C; H.S.C; and Matric Pass or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P.,లు M.O పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal. B. T. & T. T. College, 6/17 Line, Brodipet, Guntur-2.

మా ప్రతినిధి శ్రీ కె.డి. స్వామి తే 17-1-64 నుండి మా సర్వీసునుండి విరమించుకొన్నారు. వారితో జరుపు వ్యవహారములకు మేము బాధ్యులుకాము. వసుంధర ప్లాస్టిక్ కార్పొరేషన్, 61, గోడౌన్ వీధి, మదరాసు-1.

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ నోటీసు

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ తాలూకు, కార్టుస్టాండులు, రిక్షాస్టాండులలోను, మరియు మేకలు, గొర్రెలు, పందులు, పశువులపరకాలలోను, 1964-65 సం॥ఫీజులు వసూలు చేసుకొనుటకున్ను, 1964-65 సం॥ లో పందిఎరువులోగించి అనుభవించు హక్కున్నూ మునిసిపల్ ఆఫీసువద్ద తే॥12-2-1964 ది బుధవారము మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగముగా కమీషనరుగారిచే గాని వారిచే అధికారం పొందిన మరియొకరిచేగాని వేలం చేయబడును. ది. 24-12-63 తేదీ గల సేలు నోటిఫికేషనులోని షరతులు వర్తించును. సదరు నోటిఫికేషను కాపీలు దరఖాస్తుపై మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

మరియు యితర విషయములు ఆఫీసు పని వేయు కాలములో తెలుసుకొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, తాడేపల్లిగూడెం, తేది 16-1-64 | పి. బాలకృష్ణారావు, కమీషనరు.

గుడివాడ ప్రి. డి॥ మునసబుకోర్టులో S. C. 489/63

వాది: బయ్యాపిచ్చయ్య

ప్రతివాది: ఎల్. భారతి.

యీ వెంబరు దావాలో ప్రతివాదికి దావా వస్తును ప్రచురణద్వారా అర్జీరు అయినది. విచారణవాయిదా 4-2-1964.

రాజా వెంకటకృష్ణారావు, వాది ప్లీడరు.

ప్రకటన

శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామి దేవస్థానమున, బ్రహ్మోత్సవములు ఈ సంవత్సరము ఫాల్గుణ శు॥ 1 శుక్రవారము ది. 14-2-64 నుండి ఫాల్గుణ శు॥ 12 శనివారము ది. 24-2-64 వరకు యథావిధిగా జరుగును. ఈ సందర్భమున ప్రతి సంవత్సరమువలెనే, సంగీత సాహిత్య విషయక కార్యక్రమములు కొండిమార్వులలో ఏర్పాటు చేయబడినవి. ఏయే, కవులు, గాయకులు, హరికథకులు, కార్యక్రమములో పాల్గొనవలయునో, వారికి ఏయే ప్రకారము సన్మానము జరుగునో దేవాలయ కమిటీవారు, మొదలుమొదలే నిర్ణయించి ప్రత్యేక ఆహ్వానములు పంపుచున్నారు. కనుక అనాహ్వాతులు కృపతో ఈ విషయము మమ గమనింప ప్రార్థన.

వై. జనవయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 21: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. నవ్వబియ్యం	75/84
2. దొడ్డుబియ్యం	55/55
3. అక్కులుబియ్యం	56/67
4. నంబరు19 బియ్యం	55/60
5. గొటి బియ్యం	50/52
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కునుమ బియ్యం	
10. ఢిల్లీబోగాలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	46/50
12. దాష్టి జొన్నలు	38/42
13. పచ్చ జొన్నలు	37/39
14. పసుపు	140/175
15. కందులు	63/67
16. ఎర్రకందులు	55/61
17. పెసలు	54/62
18. మినుములు	58/64
19. లంకలు	
20. శనగలు	56/67
21. ఉంపులు	27.50/28.50
22. బెల్లము	60/70
23. మిర్చి	120/210
24. చింతపండు	40/65
25. ఉరి గడ	18/28
26. గోధుమలు	60/72
27. ఎర్రగోధుమలు	
28. కుక్క గోధుమలు	
29. కుసుమలు	48/51
30. నువ్వులు	103/125
31. ఇలాతి పలుకు చిన్నవి	75/80
32. ఇలాతి పప్పు పెద్దది	98/102
33. ఆముదాలు	60/61.50
34. పత్తి గింజలు	37/40
35. నూనె	17.50/17.62
36. పెద్ద కందిపప్పు	90/92
37. చిన్న కందిపప్పు	85/86
38. పెసరపప్పు	83/85.50
39. శనగ పప్పు	78/81
40. సీన శనగ పప్పు	70/73
41. మినపప్పు	80.81
42. లంక పప్పు	66.00
43. ధనియాలు	75/85
44. ఇలాతికాయ	

వెండిమార్కెట్

హైదరాబాద్, జనవరి 21: సముద్రాల రాధువులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము	రు. 250-00
2. వెండి 10 గ్రాములు	రు. 2-55

పెద్దాపురంలో రాజు స్మారకపోటీలు

పెద్దాపురం, జనవరి 17: శ్రీ మువ్వన సోమరాజు, వీర్రాజు స్మారక బాడ్‌మింటన్, చదరంగం, చెడుగుడు, కేరమ్స్, కుస్తీపోటీలు నిన్న శ్రీ వీర్రాజు హైస్కూలులో శ్రీ మువ్వన రామారావుచే (ఆంధ్ర బాడ్‌మింటన్ సంఘాధ్యక్షులు) ప్రారంభించబడెను. పెద్దాపురం రెవెన్యూడివిజనల్ ఆఫీసరు జాతీయ పతాకమును ఆవిష్కరణచేశారు. బాడ్‌మింటన్ పోటీలు, నీ వద్దతిని జరుపబడుచున్నవి. ఉదయము జరిగిన పోటీలో పిచ్చయ్యఫైవ్స్ హైదరాబాదువార్కి 2 పాయింట్లు. ఏ. ఎఫ్. ఆర్. సి. తలమెత్తువార్కి 2 పాయింట్లు వచ్చినవి.

క్రోధి ఉగాది సంచిక

ఆంధ్రపత్రిక క్రోధి ఉగాదిసంచిక ఉగాదినాటికి రాగలదు. కాబట్టి సాధ్యమైనంత త్వరలో తమ రచనలను పంపవలసినదిగా రచయితలను. చిత్రములను పంపవలసినదిగా చిత్రకారులను కోరుచున్నాము.

—సంపాదకుడు.

రైల్వే ఉపకరణముల సంచార ప్రదర్శనశాల

మన దేశములో రైల్వేవారికి అవసరమైన ఉపకరణములు విదేశములనుండి దిగుమతి చేసికొనుచున్నట్టియు, లేక సన్నయి కొలతలవిధమట్టియు, వానియొక్క సంచార ప్రదర్శనము మూడు రైల్వే కోచిలో యేర్పాటు చేసి, యీ క్రింది ప్రదేశములలో ఆయా తేదీలలో ప్రదర్శనకు వుంచబడును:—

స్టేషను			తేదీ నుండి	తేదీ వరకు
గిండి	...	...	30-1-64	1-2-64
సేలం టౌను	...	...	3-2-64	5-2-64
కుంభకోణం	...	...	7-2-64	8-2-64
తంజావూరు జంక్షన్		...	10-2-64	11-2-64

ఈ ప్రదర్శనశాల పైన తెలిపిన తేదీలలో పని దినములన్నింటిలో ఉ॥ 10 గంటల నుండి సా॥ 5 గంటలవరకు ఆసక్తిగల పారిశ్రామికులకు, ఉత్పత్తిదారులకు తెలియపుంచబడును. ఈ ప్రదర్శనశాల సాంకేతిక ప్రతినిధులచే నడుపబడుచున్నది. వీరు ప్రదర్శింపబడిన లయిటు మూల వివరములు ప్రేక్షకులకు విపులముగా తెలియపర్తురు.

"దిగుమతి చేసికొనుచున్న లేక కొనబడిన సన్నయి గల ముఖ్యమైన రైల్వే స్టోర్సు యొక్క అవసరములు, వాని మదింపులు" అను పేరుతో ఒక బుక్‌లెట్ రైల్వేబోర్డువారిచే ప్రచురించబడినది. సదరు బుక్‌లెట్ యీ ప్రదర్శనశాలవద్ద కాపీ ఒకటికి రు. 2-50 (అమ్మకం వెన్ను అదనం) వంతున క్రయమునకు లభించును.

జారీ చేసినవారు:
డి. శ్రీ క్రిష్ణ, రిజనల్ రైల్వే ఎడ్వైజ్‌మెంటు అడ్వయిజరీ కమిటీ, మద్రాసు & కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణ రైల్వే, మద్రాసు.

పంచాయతీ రాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్

రాష్ట్రాల అభిప్రాయాలకు కేంద్రం అభ్యర్థన

న్యూఢిల్లీ, జనవరి 21: ప్రతి రాష్ట్రంలోను ఒక పంచాయతీ రాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నెలకొల్పే విషయమై తమ అభిప్రాయాలను తెల్పవలసిందిగా సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరిందని తెలుస్తున్నది.

సంతాసం సంఘం ఇటువంటి సంస్థ ఏర్పాటు జరగాలని తన నివేదికలో సూచించింది. ఈ సంఘం పంచాయతీలకు కేంద్రసహాయం, పన్ను నిధుల చర్యలకు సంబంధించిన సూచనలుకూడా చేసింది.

సమాజవికాస మంత్రిత్వశాఖ సంతాసం నివేదికను రాష్ట్రప్రభుత్వాలకు అందజేసిందని, దానిపై వారి అభిప్రాయాలను కోరిందని తెలుస్తున్నది. త్వరలో రాష్ట్రప్రభుత్వాలనుండి జవాబులు వస్తాయనుకుంటున్నారు. అవి రాగానే నివేదికలోని సిఫార్సులపై రిజర్వుబ్యాంకు, ఆర్థిక మంత్రిత్వశాఖతో సంప్రతింపులు జరిపి తుది నిర్ణయం తీసుకుంటారనిభావిస్తున్నారు.

ఉదయపూర్‌లో సదస్సు

పంచాయతీరాజ్ వ్యవహారాలపై జనవరి 22 వ తేదీన ఉదయపూర్‌లో మూడురోజుల జాతీయసదస్సు ప్రారంభంకానున్నది. సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రులు, పంచాయతీరాజ్ శాఖమంత్రులు, పార్లమెంటు సభ్యులతోపాటు పెక్కుమంది అనధికారప్రముఖులు సదస్సుకు హాజరవుతారని అనుకుంటున్నారు.

కేంద్ర సమాజవికాస, సహకారశాఖల మంత్రిత్వశాఖ సహకారంతో అఖిల భారత పంచాయతీ పరిషను ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నది.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, కేంద్రసమాజవికాస, సహకార శాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే, ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సదస్సులో పాల్గొంటారు.

పంచాయతీరాజ్ ఏర్పాటులోని ఉద్దేశ్యాన్ని గూర్చి, ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు వాటికి అప్పగించబడిన ఇతర కార్యకలాపాల నిర్వహణలో పంచాయతీరాజ్ సంస్థలను రాష్ట్రప్రభుత్వాల ప్రాతినిధ్య సంస్థలుగా పరిగణించాలా లేక వాటిని వాటివాటిస్థాయిల్లో స్వయంపాలనా సంస్థలుగా అంగీకరించాలా అనే విషయాన్నిగూర్చి సదస్సులో చర్చిస్తారు.

[ఎ. పి. ఏ-పి. టి. ఐ.]

మద్రాసు సేవాసమాజంవారు వివిధసంఘసేవసంస్థలకు నిధి సేకరణకు సాలీనా అంతర్జాతీయ నృత్య, సంగీత, నాటక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ నెల 18 న స్టాన్‌లీమెన్‌లో జరిగిన ఈ సమావేశంలో మద్రాసు గవర్నరు శ్రీ మేథీ కూడా పాల్గొన్నారు. ఆయనతోపాటు శ్రీమతి రుత్ మోరిస్, శ్రీమతి ఉస్మాన్ ఆరీఫాన్, శ్రీ దగ్లస్ ఆల్బర్‌లను కూడా ఈ ఫొటోలో చూడవచ్చు.

బొంబాయి క్రికెట్ టెస్ట్:

భారత్‌కు 71 పరుగులకే నాలుగువికెట్ల నష్టం

బొంబాయి, జనవరి 21: నేటి ఉదయమిక్కడ ఇంగ్లండు క్రికెట్ జట్టుతో ప్రారంభమైన రెండవ క్రికెట్ టెస్ట్ పోటీలో 'టాస్' గెలుచుకొన్న భారత్ మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించి మధ్యాహ్న భోజన విరామసమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 71 పరుగులు గావించింది.

అప్పటికి స్కోరు వివరమిది:

భారత్ మొదటిఇన్నింగ్స్:— నాలుగు వికెట్లకు 71.

మెహ్రా-ఎల్. బి. డబ్ల్యు. వైట్-తొమ్మిది.

కుందరం-సి- విల్సన్-బి-సైన్-29.

పర్దేశాయి-బి-సైన్-12.

మంజ్రేకర్-సి-బిలింగ్స్-బి-టిట్మస్-0.

పటౌడీనవాబ్ (బాట్‌కాలేదు) అరు.

జయసింహ (బాట్‌కాలేదు) తొమ్మిది.

ఎక్స్‌ట్రాలు—అరు.

వికెట్టుపడిన దశలు-మొదటి వికెట్ పడినప్పుడు 20 పరుగులు. 2-55, 3-56, 4-58.

బౌలింగ్ సమీక్ష: నెట్ 7-1-11-1, లార్టర్ 5-1-10-0 జాన్స్ 6-0-17-0 సైన్ 6-1-10-2 టిట్మస్ 6-1-11-1.

మొదటి టెస్ట్‌పోటీ "డ్రా" అయిన విషయం పాఠకులకు విదితమే.

విజయవాడ సైక్లిస్టు విజయం

హైదరాబాద్, జనవరి 18: ఇక్కడ జరిగిన సైక్లింగ్ పోటీలో మరికొన్నింటి ఫలితాలివి:

సీనియర్‌లు: 60 కిల్‌మీటర్లు (1) షేక్ బాబులు (విజయవాడ) ఒకగంట 43 నిమిషాల 25 సెకండులు (2) బి. లక్ష్మణరాజు (శాలిబండ సైక్లింగ్‌క్లబ్) (3) వెంకటేశ్వరరావు (విజయవాడ).

బాలురు: 40 కిలోమీటర్లు—(1) డి. కిషన్ (2) ఆర్. సత్యనారాయణ (3) ఎస్. కృష్ణారావు.

ఆంధ్ర-కేరళ సోకర్ మ్యాచి "డ్రా"

కాననూర్, జనవరి 20: నేడిచ్చట పంచ ప్రాంత ఫుట్‌బాల్‌టోర్నమెంటులో ఆంధ్రలో కేరళ సమఉజ్జీ కాగలిగింది. రెండుజట్లు చెరి ఒకగోలు చేసినవి. ద్వితీయార్థంలోనే ఇవి సాధించబడినవి. కేరళకు గోలుకొట్టిన ఆంధ్ర ఆటగాడు శ్రీ మహమ్మద్‌యూసఫ్.

విజయవాడ క్రికెట్

విజయవాడ, జనవరి 18: నిన్న జరిగిన దేశీకం క్రికెట్ టోర్నమెంట్ సెమి ఫైనల్స్‌లో నిరుటి విజేతలైన కాకినాడ ఎలివెన్‌జట్టు, సదరన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ విజయవాడపై విజయం సాధించి ఫైనల్స్ చేరుకొన్నది. రాష్ట్రి ఆటగాడు భావన్నధాట బౌలింగ్ ఆ విజయానికి ముఖ్యకారణం, సత్యదేవ్, రాధారమణ, ప్రభాకరరాంమూర్తి భావన సమర్థంగా బ్యాట్‌చేశారు. ఓడిన టీములో చి. ఆర్. పటేల్ చాకచక్యముతో బౌలాయేసి 5 వికెట్లను పడగొట్టి మొనర్చినారు.

స్కోరు: కాకినాడ ఎలివెన్: 8 వికెట్లకు 184 (45 ఓవర్లలో) సత్యదేవ్ 38, భావన్న 32, రాధారమణ 22, ప్రభాకర రాంమూర్తి 29 నాటౌట్, పటేల్ 5 కి 77 మార్గి 2 కి 57.)

సదరన్ రైల్వే: 63 (మార్గి 14 భావన్న 5 కి 22, ప్రభాకరరాజు 3 కి 25.)

నల్లజర్ల పంచాయతిసమితి కార్యాలయ భవనాలకుయీయి నెల 15-వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆయనప్రక్క సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి కృష్ణారావుగారున్నారు.

కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడు గుడివాడలో అతిథిగృహానికి ఈ నెల 15-న ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం.

తుంగభద్ర బాడ్మింటన్ పోటీలు

తుంగభద్ర డాన్స్, జనవరి 20: తుంగభద్ర ప్రాజెక్టు బాడ్మింటన్ క్లబ్ వారు ఫిబ్రవరి 18 నుంచి జూనియర్‌లకు, ఫిబ్రవరి 21 వ తేదీనుంచి సీనియర్‌లకు, స్త్రీలకు బాల్ బాడ్మింటన్ టోర్నమెంటులు (ఫైన్స్) నిర్వహించబోతున్నారు. ఎంట్రీలకు గడువు ఫిబ్రవరి రెండు మూడవ తేదీన "డ్రా" చేస్తారు.

ఇతర వివరాలు క్రింద చిరునామావద్ద లభించగలవు.

ఎస్. ఎ. ఎస్. ఎస్. ఎస్. సోమయాజులు సెక్రటరీ, తుంగభద్ర ప్రాజెక్టు బాడ్మింటన్ క్లబ్ తుంగభద్ర డాన్స్, (పోస్టు) ఏయార్ పోస్టేటు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, జనవరి 23

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 ఈ నూనపుపాట 7-20 సంగీత శిక్షణ (హిందీ) 7-30 లలిత సంగీతం 7-45 ఎస్. ఎస్. సుబ్బులక్ష్మి 8-15 విజయవాడవలె 9-00 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

మ॥ 10-40 క్రికెట్ సమీక్ష (అంగ్లం) 11-40 మాధ్యమిక పాఠశాలకు 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 లలిత సంగీతల 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 విరామ సంగీతం 2-35 క్రికెట్ సమీక్ష 3-50 ప్రసార సమాప్తి.

సా. 4-05 క్రికెట్ సమీక్ష (ఆంగ్లం) 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 ఉర్దూలో కార్యక్రమము 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రాగం, తానం, పల్లవి 8-30 ఢిల్లీనుంచి రిలే 8-40 విరామ సంగీతం 8-45 శాస్త్రీయ సంగీతం 8-55 ఆం. ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీటర్లు (930 కిలోసై)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వలె 9-00

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 కనక సల్లి మహిళాలోకం 12-30 ఎ వలె 1-00 వాద్య కదంబం 1-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన, 2-30 ఎ వలె 4-05 ఎ॥వె. 5-15 ప్రసారసమాప్తి

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 క్రీడారంగ సమీక్ష 7-40 విరామ సంగీతం 7-45 ఎ వలె 8-45 రవీంద్రగీతాలు: బృందగానం 8-55 ఎ వలె 9-15 ఆం. ప్రసంగం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 చతురంగం 7-30 ఎస్. గోవిందరాజన్ 8-15 దేశభక్తిగేయాలు 8-30 క్లారినెట్.

మ. 10-25 క్రికెట్ సమీక్ష (ఆంగ్లం) 11-40 మాధ్యమిక పాఠశాలకు 12-10 భారతదేశం: చైనాభూతం 12-20 గానసుధ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 క్లారినెట్ 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన 2-10 క్రికెట్ సమీక్ష (ఆంగ్లం) 3-35 క్రికెట్‌సమీక్ష ఆంగ్లం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 రాగం, తానం, పల్లవి 8-30 ఢిల్లీ సంచి రిలే 8-40 లలిత సంగీతం 8-55 ఆంగ్ల ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-25 లలిత సంగీతం 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్రార్థనలో 7-00 అరుళే వాక్కు: 7-05 వాద్య గోష్ఠి 7-10 నేటికార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 కాంచీపురం కె. నాగశయనం 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 10-25 క్రికెట్ సమీక్ష (ఆంగ్లం) 12-35 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మహిళా మండలి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన 2-00 త. వా. 2-10 క్రికెట్ సమీక్ష (ఆంగ్లం) 3-15 ప్రసార సమాప్తి, 3-35 క్రికెట్ సమీక్ష (ఆంగ్లం.)

సా॥ 5-30 పి. సి. దక్షిణామూర్తి: 6-05 ప్రాంతీయ శోయిదిగల్ 6-15 శోయిది కురిప్పుగళ్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-00 శోయిది విళక్కం 7-15 త. వా. 7-30 వానొమ్మద్రం 7-40 పాడి పయగువోం 7-50 కావుకట్టి చిత్రం 8-15 గీతమంజరి 8-30 రేడియో వార్తా వాహిని (ఆంగ్లం) 8-40 వాద్య సంగీతం 8-45 ఆం. కార్యక్రమం 9-00 జయలక్ష్మి బాలసుందరం 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (తమిళం) 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వలె 8-15 ప్రసారసమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 విరామ సంగీతం 12-35 ఎ వలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 ప్రసార సమాప్తి.

(211.3. 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 స్థానిక ప్రకటనలు 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 కాంచీపురం కె. నాగశయనం 7-15 వీణ, గోటువాద్యం 7-30 జయలక్ష్మి బాలసుందరం 7-45 రాగం, తానం, పల్లవి 8-30 శ్రోతలుకోరిన పాటలు 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (తెలుగు) 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాసు వార్తలు

కొరుక్కుపేట బాలికోన్నత పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

మద్రాస్, జనవరి 20: కొరుక్కుపేట, కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాలలో 18 వ తేదీన కార్పొరేషన్ సభ్యుడు శ్రీ డి. పెద్దిరెడ్డి అధ్యక్షతను సంక్రాంతి వేడుకలు జరిగాయి. ప్రధానోపాధ్యాయురాలు కుమారి జేనియల్ స్వాగతం చెప్పారు. తెలుగు పండితులు శ్రీ సి. శ్రీనివాసులునాయుడు రచించిన 'పెండ్లిచూపులు' అను తెలుగు నాటకము, తమిళ నాటిక, నాట్యప్రదర్శనలు జరిగాయి. తమిళ పండితులు శ్రీ గోవిందస్వామి వందన సమర్పణ చేశారు.

తాంబరం రైల్వేవాడలో ఆరోగ్యకేంద్రం

మద్రాస్, జనవరి 20: దక్షిణరైల్వే ప్రధాన వైద్యాధికారి డాక్టరు పి. ఎ. మీనన్ నిన్న తాంబరము రైల్వేవాడలో ఆరోగ్య కేంద్రమునకు ప్రారంభోత్సవము చేశారు. డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ కె. యస్. కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కేంద్రము 2 వేలమంది ఉద్యోగులు వారి కుటుంబాలకు ఉపయోగిస్తుంది.

పొగాకు తెగుళ్లు: కేంద్రసంఘం సూచన

మద్రాసు, జనవరి 20: నేడు ఇక్కడ జరిగిన సమావేశములో కేంద్ర పొగాకు సంఘం ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు తెగుళ్ల నివారణకు పై మంచి మందుచల్లే సమూనా పథకమును సూచించారు. మైసూరులో ఫ్లూక్యూర్ పొగాకుకు, మద్రాస్‌లో నమిలే పొగాకు సాంద్ర కృషి కార్యక్రమమును మంజూరు చేశారు. ఆహార వ్యవసాయ మంత్రిత్వ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎ. డి. పడిత్ సమావేశానికి హాజరయ్యారు.

స్వర్ణ నియంత్రణవల్ల విక్రయంపన్ను నష్టం

మద్రాసు, జనవరి 20: స్వర్ణ నియంత్రణవలన బంగారము వర్తకులనుండి విక్రయం పన్ను సరుకూరుము రు 14,68,935 లు తగ్గనున్నని వర్తకశుల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ శాసనసభలో నూచించారు. బంగారము వర్తకులనుండి 1962 ఫిబ్రవరిలో రు 1,93,987 లు వసూలు అయింది, 1963 లో ఫిబ్రవరినుండి ఏప్రిల్ వరకు రు 5,73,015 లు వసూలు అయినట్లు తెలియజేశారు.

ధాన్యముఎగుమతిపై నిషేధం వర్తకసంఘం సూచన

మద్రాసు, జనవరి 20: లక్షటన్నుల బియ్యం సేకరణ పూర్తిఅయ్యేవరకు రాష్ట్రం బయటకు ధాన్యము ఎగుమతిని నిషేధించాలని మద్రాస్ ఆహారధాన్య వర్తకుల సంఘం ప్రతినిధి ఒకసూచన చేశారు.

దొంగనోట్లకేసులో తీర్పుపై అప్పీళ్లు

మద్రాసు, జనవరి 20: మద్రాస్ హైకోర్టులో నేడు న్యా॥ శ్రీ అనంత నారాయణన్, శ్రీ ఎస్. రాంమూర్తి అంతరరాష్ట్ర దొంగనోట్ల కేసులో శిక్ష విధించబడిన యం. కరీంసాహెబ్, పాటపర్తి కృష్ణమూర్తి, పెట్టుకున్న అప్పీళ్లను దాఖలుచేసుకొని వారికి బెయిలు మంజూరు చేశారు.

కార్పొరేషన్ ఎన్నికలు: డి. యం. కె. అభ్యర్థులు

మద్రాసు, జనవరి 20: ద్రవిడ మున్నేట్ర కజగము నేడు కార్పొరేషన్ ఎన్నికలకు 64 గురు అభ్యర్థులపేర్లను ప్రకటించారు. ఎన్నిక వచ్చే డివిజనులలో జరుగనున్నది.

జమాబందీని వాయిదావేయాలి

మద్రాసు, జనవరి 20: వార్షిక జమాబందీని ఏప్రిల్, మేనెలల్లో జరిపించవలసిందిగా తమిళనాడు గ్రామోద్యోగుల సంఘం మద్రాస్ ప్రభుత్వమును కోరారు.

వివాహము

మద్రాస్, జనవరి 20: శ్రీ జి. కె. రామనాథం శెట్టిగారి ద్వితీయకుమారుడు చి॥ డి. ఆర్. కృష్ణస్వామికిని—శ్రీ ఆర్. వెంకటప్పయ్య శెట్టిగారి కుమార్తె చి॥ సౌ॥ సుజాతకును నెం. 71, నారాయణమొదలివీధి, వప్పిశెట్టి రాఘవయ్య శెట్టిగారి రామానుజకూటములో వివాహము జరిగింది.

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 21:

వెండి కిలోగ్రాం	రు. 260.00
వెండి చిల్లరధర (10 గ్రాములకు)	2.63

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడి రు 181.00

వేరుశెనగ పిండి

(72 కిలోగ్రాముల బస్తా) రు. 28.50

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరుచిత్తూరు రు. 140

వేగుశెనగకాయలు

మేలురకం వంట 80 కిలోగ్రాం

బోల్డు	
సుపీరియర్	
శీతాకాలపు వంట రు.	74-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్.	రు. 50.50
ఆలోన్	రు. 49.00
రాజా	రు. 49.00

న్యూయార్క్ పబ్లిక్ మార్కెట్

న్యూయార్కు, జనవరి 20: మార్చి వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	34.00
ముగింపు ధర	33.95

బాపట్ల కళాశాల

బాపట్ల, జనవరి 19: బాపట్ల ఆర్ట్సు కళాశాల భవనాల నిర్మాణానికి జనవరి 29 వ తేదీ ఉదయాన ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపనచేస్తారు. సభకు మంత్రి శ్రీ వి. బలరామరెడ్డి అధ్యక్షత వహిస్తారు. ఈ కళాశాల భవనాలు బాపట్ల—బందరు రోడ్డుమీద ప్రభుత్వంవారు ఉచితంగా 12 ఎకరాల స్థలం ఇచ్చారు. గత జూలై 16 న అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు వారికి ప్రారంభోత్సవం జరిపారు.

తుంగభద్రాభిషేకం

శివగంగ, జనవరి 18: శ్రీ భువనేశ్వరీ శారదా పీఠమునకు శాఖాపీఠముగానుండు శ్రీ శివగంగ పీఠాధిపతులగు శ్రీశ్రీ సచ్చిదానందాభినవ సుబ్రహ్మణ్యభారతీస్వాములవారు శివగంగ క్షేత్రమందలి శ్రీ శంకరలిం

ఉభయదేశాలలో మతసఖ్యతా సంరక్షణ

భారత్ ప్రతిపాదనలపట్ల పాకిస్తాన్ తూర్పీ భావం

న్యూఢిల్లీ, జనవరి 20, పాకిస్తాన్ భారత దేశాలలో మత సామరస్యం కాపాడేందుకు సమష్టి విజ్ఞప్తి చేశామని రాష్ట్రపతి రాధాకృష్ణన్ చేసిన సూచనకు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ వద్దనుంచి ఇంకా ఎట్టి సమాధానం రాలేదు.

ఇట్లాగే ఉభయదేశాలలో మతసఖ్యతను సంరక్షించటం గురించి తూర్పుపాకిస్తాన్ అధికారులతో సంప్రతించేందుకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌తోనూ ఢాక్కా రావటానికి సిద్ధంగావున్నట్లు దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ జి. ఎల్. నందా వ్రాసినదానికి కూడా పాకిస్తాన్‌నుంచి ఎట్టి జవాబు రాలేదు.

పాకిస్తాన్‌నుంచి అనుకూలమైన జవాబు రావటంతోటే ఢాక్కా వెళ్ళాలనే వుద్దేశంతో శ్రీ నందా తమకుగల కొన్ని కార్యక్రమాలను రద్దు చేసుకోవటంకూడా జరిగింది. సంభాషణకు వారు సుముఖంగావుంటే తూర్పు పాకిస్తాన్ వెళ్ళటానికి తాము ఖచ్చితంగా సిద్ధమేనని శ్రీ నందా అన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ వ్రాసినలేఖ పాకిస్తాన్ అధికారులకు 'చాలా అసౌభాగ్యం' కలిగించిందనీ; దానికి 'జవాబు' తయారు అవుతున్నదనీ, ఒకటిరెండు రోజులలో అది పంపబడవచ్చునని కరాచీలోని 'డాన్' పత్రిక ప్రచురించింది. ఆజవాబు 'సూటిగా, దృఢంగా' వుంటుందనికూడా ఆ పత్రిక పేర్కొన్నది.

పాక్ పాలకవర్గం ప్రధానకార్యదర్శి స్వంత పత్రిక 'పాకిస్తాన్ టైమ్స్' 'సమష్టి విజ్ఞప్తి' సూచన దరిమేనా పోరాదని ఒక సంపాదకీయం వ్రాసింది.

ఇది ఇట్లావుండగా అధికారులు ప్రోత్సాహంతో పాక్ పత్రికల భారత వ్యతిరేక ప్రచారం తెంపులేకుండా జరుగుతోంది. వెనుకటి 'ముస్లిం జనహనం' అనే వివాదం తిరిగి ప్రచారంలోకి వచ్చింది. కేంద్ర, రాష్ట్ర మంత్రులు అంతాకూడా ఆ వివాదాన్ని యథేచ్ఛగా వాడుతున్నారు.

ఆయుధ సహాయంద్వారా భారతదేశం ఇందుకు పూనుకొనేటట్లు చేయాలి పాశ్చాత్య దేశాలనుకూడా వారు నిందిస్తున్నారు.

పాశ్చాత్య ప్రతినిధులకు విశదీకరణ

ఢిల్లీలో విదేశాంగ వ్యవహారశాఖ ఉద్యోగులు అమెరికా, బ్రిటన్ ఆస్ట్రేలియాదేశాల ప్రతినిధులకు భారత్ ప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వానికి చేసిన సూచనల అంతర్యాన్ని వివరించారు. అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ప్రధాన కార్యదర్శి ఎం. జె. దేశాయ్‌సీ బ్రిటన్, ఆస్ట్రేలియాల హైకమిషనర్లు కామన్వెల్త్ కార్యదర్శి సి. ఎస్. ఝూసీ ఈ సందర్భంలో నేడు కలుసుకొన్నారు.

తూర్పుపాకిస్తాన్లో పరిస్థితి

ఢాక్కా, నారాయణగంజ్‌లలో ఇటీవల మళ్ళీ లేగిన అల్లర్ల ఫలితంగా సుమారు 50 వేలమంది ఇళ్ళు వాకిళ్ళువదిలి ఇతరంచోట్ల తందాచుకోవలసి వచ్చినట్లు ఢిల్లీకి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

ఒక్కనారాయణగంజొకటే 24 వేలమంది వెలవులు వదిలి రెండు ప్రతిమిల్లులలో తలదాచుకున్నారట. మిగతావారు ఢాక్కాలోని శిబిరాలలో ఆశ్రయం పొందారట. ఈ కాందిశీకులకు ఏర్పాటు అయిన శిబిరాలలో తిండి, బట్ట, వైద్యం సరిగా సమకూర్చబడలేదనుకూడా తెలుస్తోంది.

నష్టాలోభాన్ని గురించి ప్రభుత్వంచేసిన ప్రకటనలనుబట్టి మరే వార్తలనూ ప్రచురించరాదని తూ. పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తరువు చేసిందనీ, అందుకు నిరసనగా ఢాక్కాలోని పత్రికలు మొదట 18-న ప్రచురణ విరమించేశాయనికూడా తెలిసింది.

తూ. పాకిస్తాన్ ప్రభుత్వం నేడు దేశపు ఒక ప్రకటనమబట్టి, ఒక్కచోట జరిగిన ఒక గృహదహనాన్ని మినహాయిస్తే ఢాక్కా, నారాయణగంజ్ నిన్న పూర్తిగా ప్రశాంతంగా వున్నట్లు తెలుస్తోంది. ఆ రెండు చోట్లా కూడా ముందు జాగ్రత్తగా సాయంత్రం 4 గంటలనుంచి ఉదయం 8 గంటలవరకు కర్ఫ్యూ అమలు జరుపుతున్నారు. ఢాక్కా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు కూడా మామూలు పరిస్థితికి వస్తున్నాయి.

అయితే ఈ ప్రకటనలో ప్రాణనష్టం గురించి ఏమీ లేదుకాని. ప్రత్యక్ష సాక్షులు ఆకస్మికోద్రిక్త ప్రాంతాలమంచి కథనాలను తొలగించబడుతున్నట్లు చెప్పారు.

ఢాక్కా పత్రికలు ప్రచురించిన దానినిబట్టి ఈ కల్లోలం కాలంలో ఢాక్కా, నారాయణగంజ్, తత్పరిసర ప్రాంతాలనుంచి కనీసం లక్ష మంది తమ ఇళ్ళువాకిళ్ళు వదిలి, వివిధసహాయ శిబిరాలలో తందాచుకొన్నారు. పాతఢాక్కాలో అల్పసంఖ్యాక వర్గ మధ్యలో ఇళ్ళలో కనీసం వాలుగోడలూ ఈనెల 14, 15, 16 తేదీలలో, పక్షంపాలు అయినాయని 'ఇత్తెఫాక్' అనే పత్రిక ప్రచురించింది. గ్రామీణ ప్రాంతాలలో కొన్నిచోట్ల అల్పసంఖ్యాకుల తలూకు ఇళ్ళూ, అంగళ్ళూ దాదాపు లస్సీ డోలేయబడి, తగులపెట్ట బడినవనీ, లెక్క చెప్పరాని మంది పారిపో చంపివేయ బడినారనీకూడా ఆ ప్రతిక ప్రచురించింది. బారిసా పాఠశాలలు, వసతిగృహాలు, ప్రయాణిస్తున్న రైలుబండ్లపై సాకూడా దాడులు జరిగినట్లు 'పాకిస్తాన్ అబ్జర్వర్' అనేపత్రిక ప్రచురించింది. ఢాక్కా, నారాయణ గంజులలోని అల్పసంఖ్యాక వర్గ మధ్యతే చాలా సహాయ శిబిరాలను నెలకొల్పారు. రాష్ట్ర ప్రభుత్వంకూడా అటువంటివాటిని ఆ రెండు ప్రాంతాలలోనూ ఏర్పాటు చేసింది, వాటిలో దినభత్యాలుఇచ్చే ఏర్పాటు జరిగింది

పశ్చిమ బెంగాల్‌లో ప్రశాంతత

పశ్చిమబెంగాల్ అంతా ప్రశాంతంగా వున్నదనీ, గత మూడురోజులలో ఒక్క సంఘటన లయినా జరగలేదనీ ముఖ్యమంత్రి పి. సి. సేన్ ఈరాత్రి కలకత్తాలో చెప్పారు.

కొన్ని జిల్లాలలో కర్ఫ్యూలు సందర్భంలో 132 మంది మరణించారు. వీరిలో 12 మంది పోలీసుకాల్పులవల్ల హతులైనారు. మొత్తం 295 మంది గాయపడ్డారు. వీరిలో 14 గురు పోలీసుచర్యలవల్ల గాయపడ్డారు. ఇంతవరకూ మొత్తం 9272 మంది నిర్బంధంలో వుంచబడినారు.

జనవరి 4,19 తేదీలమధ్య తూర్పు పాకిస్తాన్‌నుంచి సక్రమ ప్రయాణ పత్రాలతో 1580 మంది హిందువులు ఈ దేశంవచ్చారు. అటువంటిపత్రాలు లేకుండా 182 మంది వచ్చారు. వారంతా మత కల్లోలంమూలంగా కష్టనష్టాల పాలయినందునే వచ్చినట్లు చెప్పారు. అని ముఖ్యమంత్రి తెలియజేశారు.

పైన్యం అధీనంలోవున్న 5 పోలీసుస్టేషన్ ప్రాంతాలూ ఇంకా కొంతకాలంపాటు అట్లాగే వుంటాయని కూడా ఆయన చెప్పారు.

పోలీసులు నేడు దోపిడిచేయబడిన 40 వేల రూపాయల ఆస్తిని స్వాధీనపరచుకొన్నారు. 20 మందిని అరెస్టుచేశారు.

భోపాల్‌లో 144 వ సెక్షన్

తూర్పుపాకిస్తాన్, కలకత్తా కల్లోలాలకు నిరసనగా భోపాల్‌లో హిందూమహాసభవారు సభలూ, ప్రదర్శనలూ జరపనుద్దేశించినందున, అది మత సామరస్యానికి భంగం కలిగించవచ్చుననే అనుమానంతో భోపాల్ అదనపు జిల్లా మేజిస్ట్రేటు నేటినుంచీ వారంరోజులు 144 వ సెక్షన్‌ను అమలు జరిపారు.

గ్వాలియర్‌లో కూడా ఇదే విధమైన ఉత్తరువు నిన్న అమలు జరిపారు. మహాసభ కార్యకర్తలు 6 గురిని అరెస్టుకూడా చేశారు.

ఇటీలి పదభ్రష్టుడైన జాంజిబార్ సుల్తాన్ సెయ్యిద్ జంషిద్ బిన్ అబ్దుల్లా (తెల్ల టోపీ ధరించి వున్నవారు) టాంగనీకాలోని దార్-ఎస్-సలామ్‌కు ఈ 16 న చేరుకున్నప్పటి చిత్రం. పదవీచ్యుతుడైన సుల్తానుకు టాంగనీకాలో ఆశ్రయం యిస్తటానికి సంచార సదుపాయాలు కల్పించటానికి అనుమతిస్తూ టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరీరీ ఒక ప్రకటనచేశారు. (యు. పి: ఐ.)

కృశ్చేవ్ ప్రతిపాదనలు అస్పష్టం: అన్ని యుద్ధాలను వద్దనడంలేదు

రష్యా ప్రధానికి ప్రత్యుత్తరంగా జాన్సన్ చేసిన నాల్గు వేరు ప్రతిపాదనలు

వాషింగ్టన్, జనవరి 20 :

రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ శాంతిని కోరి చేసివున్న ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ భగ్యంతరంగా అస్పష్టంగా వున్నాయని, అవి కొన్ని యుద్ధాలను మటుకే వద్దంటూ, కొన్నియుద్ధాలను అనుమతించేవిగా వున్నాయని అభివర్ణించారు.

శ్రీ కృశ్చేవ్ తనకు పంపివున్న ప్రతిపాదనలకు ప్రత్యుత్తరం వ్రాస్తూ అమెరికా అధ్యక్షుడు ప్రపంచంలో ఉద్రేకాల తగ్గింపుకు, శాంతి సంరక్షణకు వేరుగా నాల్గు ప్రతిపాదనలు చేశారు. ఈ నాల్గు ప్రతిపాదనలు శ్రీ కృశ్చేవ్ ప్రతిపాదనలకన్నా ప్రగతిశీలం కల్గివున్నాయి.

ఆ ప్రతిపాదనలు ఇవి: (1) అంతర్జాతీయంగా గుర్తింపబడిన సరిహద్దులను, పరిపాలనా సంబంధంగా పెట్టుకొన్న ఎల్లలను ఏ ప్రభుత్వంగాని, ఏ పరిపాలనగాని బలప్రయోగంతో మార్చేందుకు యత్నించకూడదు. మార్చకూడదు. ప్రత్యక్షంగానేమి, పరోక్షంగా నేమి ఇందు నిమిత్తం ప్రమాదం తెచ్చిపెట్టకూడదు. దౌర్జన్యానికి దిగకూడదు. అట్లాగే అంతర్జాతీయ ఒప్పందాలను అనుసరించి పొరుగు ప్రాంతాలకు పోకుండా ఎవ్వరిని అటకాయించకూడదు. (2) అధికారంలో వున్నవారిని తొలగించిగాని, లేక వారిస్థానే ఇతరులను నిల్పిగాని, ఏ ప్రభుత్వము తన అధీనంలోవున్న భూభాగాన్ని బలప్రయోగంచేత, ప్రమాదం తెచ్చిపెట్టడంచేత విస్తరించుకో కూడదు. (3) దురాక్రమణ, దొంగతనంగా ఆయుధాలు సంపాదించేయడం, విద్రోహ కార్యకలాపాలు మొదలైనవన్నీ నిర్మూలింపబడాలి. ఇందుకు కారణాలతో నిమిత్తంలేదు. (4) ఒక తీవ్రమైన వివాదం ఏర్పడినప్పుడు దానితో సంబంధంవున్న వివిధపక్షాలు ఆ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. సమితి ద్వారాగాని, ప్రాంతీయ వ్యవస్థ ద్వారాగాని, లేక ఇతరమైన శాంతి మార్గం ద్వారాగాని పరిష్కరించుకోవాలి.

సమితి తాలూకు శాంతి సంరక్షణ యంత్రాంగాన్ని బలపరచాలని, విస్తరించాలని గూడా శ్రీజాన్‌సన్ రష్యావధానికి సూచించారు దానిని బాగాబాగా ఉపయోగించుకోవాలనిగూడా కోరారు.

ఆయన ఇంకా ఈ లేఖలో ఇట్లా వ్రాశారు: శాంతియుతమైన మార్గాలలో జర్మనీ ఏకీకరణకు మార్గదేశం ఒప్పందం పడివుంది ఆ దేశంలో అందరి ప్రజల ఇష్టప్రకారం ఇది జరగాలి. కొమింటాంగ్ చైనావట్ల మాదేశానికి గురుతరమైన బాధ్యతలు వున్నాయి. అందుచేత ఫార్మోజా ప్రాంతంలో బలప్రయోగాన్ని విస్తరించాలని వారికాలంగా కోరుతున్నది. ఇతర దేశాలలో మాణలాలు, స్థావరాలువున్నాయంటే అవి సమిష్టి రక్షణకోసం మాత్రమేవున్నాయి. అంతేగాక ఆ దేశాలతో అందుకోసం ఒప్పందాలుగూడా చేసుకుని వున్నాము. పోతే శాంతిని కోరి జనీవా నిరాయుధీకరణ సమావేశంలో అమెరికా మాదిరిగా రష్యాగూడా కొత్త ప్రతిపాదనలు చేస్తుందనీ ఆశిస్తున్నాము."

మంత్రివర్గ విస్తరణ

నెహ్రూతో చర్చలకు కామరాజ్ రాక : ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 21 : కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో ముఖ్యమైన సంప్రదింపులకోసం రాత్రి యిక్కడికి వచ్చినప్పుడు, ఆయనకు ఉత్సాహభరితమైన స్వాగతం యివ్వబడ్డది. కేంద్ర మంత్రివర్గ విస్తరణ గురించి, కాంగ్రెసు పార్టీ పునర్నిర్మాణాన్ని గురించి శ్రీ నెహ్రూతోను, తదితర పార్టీ నాయకులతోను ఆయన చర్చలు జరుపుతారు.

కాంగ్రెస్ అధ్యక్షపదవిని స్వీకరించిన తరువాత ఆయన యిక్కడికిరావటం యిదే ప్రథమం. శ్రీ కామరాజ్ యిక్కడ, దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ యుతులు మొరార్జీదేశాయ్ లాల్ బహదూర్ శాస్త్రి గార్లతో సంప్రదింపులు జరుపుతారు.

ఇక్కడ చలి విపరీతంగా వున్నా లెక్కచేయకుండా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, కొందరు పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ అధ్యక్షునికి స్వాగతంచెప్పారు.

భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలో ఆమోదించబడిన తీర్మానాన్ని వీలైనంత త్వరలో అమలుజరుపటమే తన తక్షణ కర్తవ్యమని విలేఖరులతో సూటాడుతూ శ్రీ కామరాజ్ తెలియజేశారు.

కాంగ్రెస్ కార్యవర్గానికి మిగతా ముగ్గురినీ నామినేట్ చేసే విషయంలో శ్రీ నెహ్రూతోను, తదితర పార్టీ నాయకులతోను ఆయన సంప్రదిస్తారని భావిస్తున్నారు.

పార్టీ సంస్కరణలు

ఆయన యిక్కడ వున్నప్పుడు, భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షోపన్యాసంలో తాను సూచించిన అనేక సూతనసంస్కరణలను ప్రవేశపెట్టటానికి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందిస్తారని గూడా తెలుస్తున్నది.

పరిపాలనలోను, పార్టీలోను వున్న నాయకులు మధ్యమధ్య పరస్పరం పరస్పరం మార్పిడి చేసుకోవాలనే ఒక ముఖ్యమైన సూచననుగూడా ఆయన చేసివున్నారు.

జాంజిబార్ మంత్రి నైరోబీకి రాక

నైరోబీ, జనవరి 20: జాంజిబార్ నివ్వన ప్రభుత్వంలోని విదేశాంగమంత్రి శ్రీ అబ్దుల్ రెహ్మాన్ మహమ్మద్‌బాబు నేటి రాత్రి నైరోబీ చేరుకున్నారని అధికారప్రతినిధి ద్వారా తెల్లడైంది. ఆయన రాకకు కారణం తెల్పబడలేదు.

మలేసియా సమస్యపైత్వరలో అధినాయక సమావేశం

పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు అధికారవర్గాల వివరణ

టోక్యో, జనవరి 20: మలేసియా సమస్యపై అమెరికా అటార్నీ జనరల్ (శ్రీ రాబర్ట్ కెనెడీతో ఇక్కడ సమాలోచనలు జరిపిన అనంతరం ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో నేడు ఇక్కడనుంచి జకార్తాకు బయలుదేరి వెళ్ళారు.

శ్రీ కెనెడీ, మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్‌రహమాన్‌తో మంతనాలు జరిపే నిమిత్తం నేటిరాత్రి మనీలానుంచి సింగపూర్ మీదుగా క్వాలాలంపూర్‌కు ప్రయాణమై వెళ్ళారు.

ఇండోనేసియా-మలేసియా మధ్య ఏర్పడ్డ "వైరాన్ని" పరిష్కరించుకునే నిమిత్తం అధినాయక సమావేశం ఏర్పాటు చెయ్యటానికి కావలసిన పరిస్థితులు ఇప్పుడు ఏర్పడ్డాయని ఇండోనేసియా ప్రతినిధివర్గానికి చెందినవారు ఒకరు నేటిరాత్రి చెప్పారు.

మకపగాల్ సహకారం

మనీలా, జనవరి 20: మలేసియా సమస్యపై ఏర్పడ్డ సమస్యనిస్థితి శాంతియుతంగా పరిష్కరించే కృషిలో శ్రీ రాబర్ట్ కెనెడీతో ఆదుపూర్తిగా సహకరించ గలమని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు శ్రీ డియోస్ డాడోమకపగాల్ ఈవేళ వాగ్దానం చేశారు.

మలేసియా ఫిలిప్పీన్స్, ఇండోనేసియాల అధినేతలు తమలో సమావేశ కావలసిన అవసరాలు బాగాఉన్నాయని ఆయన చెప్పారు.

నేడు ఇక్కడ మలేకవాంగ్ భవనంలో అమెరికా అటార్నీ జనరల్‌తో శ్రీ మకపగాల్ రెండున్నర గంటలపాటు సమాలోచనలు జరిపిన అనంతరం వెలువడిన సమిష్టి ప్రకటనలో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఈ వాగ్దానం చేశారు.

"మలేసియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించే, సమస్యమై" ఇండోనేసియా అధ్యక్షుడు డా. సుకర్నోతో తాము టోక్యోలో జరిపిన చర్చలను శ్రీ కెనెడీ, శ్రీ మకపగాల్‌కు వివరించారని ఈ ప్రకటన తెల్పుతోంది.

నాగ మంత్రివర్గం

కొత్తది ఏర్పాటుకు సన్నాహం

షిల్లాంగ్, జనవరి 20: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు పూర్తికావటంతో నాగ రాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ పి. పీలా అలో నేడు గవర్నర్ శ్రీ విష్ణుసహాయ్‌కు తమ మంత్రివర్గం రాజీనామాను సమర్పించారు. గవర్నర్ రాజీనామాను అంగీకరించారు. కొత్త మంత్రివర్గం ఏర్పడేంతవరకు పనిచేయవలసిందిగా ఆయనను కోరారు.

కొత్త మంత్రివర్గం సభ్యులు జనవరి 25 వ తేదీన ప్రమాణ స్వీకారం జరుపుదురు. ప్రభుత్వసమ్మతం జనవరి 24 వ తేదీన నాయకుని ఎన్నుకుంటుంది.

ఇరువర్గాలమధ్య కలహం

11 మందికి గాయాలు

హైదరాబాద్, జనవరి 21 : అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా తలారిచెరువుకు చెందిన ఇరువర్గాలవారు జనవరి 15 న రాళ్ళు రువ్వుకున్న ఫలితముగా 11 మంది గాయపడినట్లు, గురువులను చెదరగొట్టుటకు పోలీసులు తుపాకులు కాల్పవలసి వచ్చినట్లు ఇక్కడికి అందిన వర్తమానముద్వారా తెలుస్తున్నది. ఈ సందర్భమున పోలీసులు ఇంత వరకు 13 గురిని అరెస్టు చేశారు. మిగిలిన వారికోసము అన్వేషిస్తున్నారు.

అదనపుశిస్తుచట్టంపై రిట్

హైదరాబాద్, జనవరి 21 : ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు అధికారులు, విధింపులను సవాలు చేస్తూ హైదరాబాద్ జిల్లా పరిధి తాలూకా మేడిపల్లి గ్రామస్థులు తరఫున దాఖలుచేసిన రిట్ దరఖాస్తును నిన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వ్యా. గోపాలరావు ఎక్కోటు దాఖలుచేసుకున్నారు. ఆ గ్రామంలో అదనపు శిస్తు వసూలును తాత్కాలికముగా నిలుపుచేశారు. అపీల్ దార్ల తరఫున న్యాయవాది శ్రీ పి. ఎ. చౌదరి హాజరయ్యారు.

మహారాష్ట్రకు ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలనుంచి విద్యుచ్ఛక్తి

నదీజలాల వివాద పరిష్కారానికు కేంద్ర నీటిపారుదల మంత్రి కొత్తసూచన

బొంబాయి, జనవరి 20: కృష్ణా-గోదావరీ నదీజలాల వివాదంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించే నిమిత్తం, తమకుగల కొన్నిభావాలకు "ఇదమిత్థమైనరూపం" ఇచ్చేందుకు కొంతవ్యవధికావాలని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డా॥ కె. ఎల్. రావు అన్నట్లు నేడు ఇక్కడ ఉటంకించబడింది.

తమ భావాలకు విస్పష్టమైన రూపం ఏర్పడినపిదట మహారాష్ట్ర ప్రభుత్వంతో మళ్ళీ సమాలోచనలు జరుపగలమని డా. రావు గత వారాంతంలో తమకు ఢిల్లీలో చెప్పారని మహారాష్ట్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ నేటి మధ్యాహ్నం ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి అవసరాలను కొంతవరకూ తీర్చే బాధ్యతను వంచుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్, మైసూర్ ప్రభుత్వాలను ఒప్పించాలని డా. రావు ఆలోచిస్తున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ గత వారం విలేఖరులగోష్ఠిలో ప్రకటించారు. కోయ్‌నా ప్రాజెక్టు క్రింద కృష్ణానది నీటిని పశ్చిమదిశగా మళ్ళించటం ద్వారా మహారాష్ట్ర ఉత్పత్తి చేయదలచిన విద్యుచ్ఛక్తిని సరఫరా చేయటానికో, లేదా మహారాష్ట్రలో తర్మల్ లేక అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణానికయ్యే ఖర్చును వంచుకొనడానికో అంగీకరించి, ఈ రెండు రాష్ట్రాలు ఆ బాధ్యతను నిర్వహించవలసి ఉంటుంది.

హిందూస్థాన్ మెషీన్ టూల్స్

సనత్‌నగర్ ఫ్యాక్టరీ లక్ష్యం

బెంగుళూర్, జనవరి 21: 'హిందూస్థాన్ మెషీన్ టూల్స్' తాలూకు సనత్‌నగర్ ఫ్యాక్టరీ, (ఆంధ్ర ప్రదేశ్) కి రు. 50 లక్షల లక్ష్యం నిర్దేశింపబడ్డది. బెంగుళూర్‌లోని ప్రధాన కేంద్రంతోనేగా, దేశంలోని వివిధ ప్రాంతాల్లోనుగల యీ సంస్థకు చెందిన ఫ్యాక్టరీలు, 1965-66 నాటికిలక్ష్యంకంటె 60 శాతం అధికంగా ఉత్పత్తి సాధింపగలవని ఆశించబడుతున్నది. 1965-'66 లో రు. 16 కోట్ల విలువగల సరుకు ఉత్పత్తి కాగలదని అంచనా వేశారు.

ప్రభుత్వరంగంలోని సంస్థలో, హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ (బెంగుళూరు) ఒక్కటే సమర్థంగాను, లాభసాటిగాను నడుపబడుతున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ గుర్తించింది.

హిందూస్థాన్ యంత్ర పరికరాలసంస్థ తాలూకు యిదవ ఫ్యాక్టరీ హైదరాబాద్ వద్ద సనత్‌నగర్‌లో నిర్మింపబడుతున్నది. దానికయ్యే ప్రాజెక్టు వ్యయాన్ని భారత ప్రభుత్వం భరిస్తుంది.

బాటనీలో పి. హెచ్. డి. డిగ్రీ

హైదరాబాద్, జనవరి 20: ఉస్మానియా విశ్వవిద్యాలయం స్త్రీల కళాశాల లెక్చరర్ కుమారి బి. ఇ. ఎస్. మేరీ, పి. హెచ్. డి. డిగ్రీకి అర్హురాలుగా ప్రకటించబడినారు. వీరు బాటనీలో ప్రత్యేక పరిశీలనా వ్యాసమును సమర్పించారు.

నేడే చందా కట్టి, చదవండి!

సోవియట్ భూమి

ఇంగ్లీషులోను, 12 భారత దేశ భాషలలోను, నేపాలీలోను ప్రచురింపబడుచున్నది

అందమైన రంగురంగుల క్యాలెండరును మరియు ఆకర్షణీయమైన బహుమతులను ఉచితంగా పొందండి

భారత - సోవియట్ మైత్రి సభివృద్ధి పరిచే సచిత్ర పక్ష పత్రిక



ప్రత్యేక తగ్గింపు రేట్లు:

భారతదేశ, నేపాలీభాషల ప్రచురణ		ఇంగ్లీష్ ప్రచురణ
ఒక యేడాదికి	రు. 4-00	రు. 5-00
రెండు యేండ్లకు	రు. 6-00	రు. 7-50
మూడు యేండ్లకు	రు. 8-00	రు. 10-00
ఒక కాపీ	నా. 25	నా. 40

ప్రతినిధి టుల్ద్వారా లేక క్రింది అడ్రసుపై చందా కట్టండి:
ఇన్‌ఫర్మేషన్ బ్రాంచి ఆఫ్ ది యుఎస్ఎస్ఆర్ కాన్సులేట్ జనరల్ ఇన్ మద్రాస్
నెం. 2, కిరుబా శంకర్ రోడ్, టి-నగర్, మద్రాసు-17.

INTERADS-SL/2

కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే రొంప జమకూడే మూడుచోట్లా తక్షణం పనిచేస్తుంది...

రాత్రికి రాత్రే రొంపను మాపుతుంది



విక్స్ వేపొరబ్ రెండు విధాల పనిచేస్తుంది—రాత్రి అంతా కూడా—ముక్కులోనూ, గొంతుకలోనూ, ఛాతీలోనూ, పనిచేసి మీ రొంప బాధను తొలగిస్తుంది. మీరు సులువుగా గాలిపీల్చుటకు, హాయిగా నిద్రపోవుటకు తోడ్పడుతుంది.

రొంప తొలిచిహ్నాలు కనబడగానే, ముక్కువెంబడి నీమిడి, కారడం, గొంతుపుండూ, దగ్గూ, ఛాతీలో భారం, ఈ చిహ్నాలు కనబడగానే, విక్స్ వేపొరబ్ ఉపయోగించండి. కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే రొంప జమకూడే ఈ మూడు చోట్లా అంటే ముక్కూ, గొంతుకా ఛాతీలో వెంటనే పనిచేస్తుంది, రొంప బాధలను రాత్రికి రాత్రే దూరంచేస్తుంది.

నిద్ర పోయేసుందు, విక్స్ వేపొరబ్‌ను, ముక్కు మీదా, గొంతుక మీదా, ఛాతీమీదా, వీపుమీదా బాగా రాయండి. వెంటనే మీకు, విక్స్ వేపొరబ్ ధర్మాన్ని చెప్పగా చేయడం కనబడుతుంది. అదే సమయంలో మీ గొంతు శరీరపు వేడి విక్స్ వేపొరబ్‌ను సత్వరం ఔషధాల ఆవిరిగా మార్చివేస్తుంది. ఈ ఆవిరిని మీరు రాత్రంతా ప్రతిసారీ ఊపిరి పీల్చినపుడల్లా లోనికి లీనుకొంటారు. ఈ అద్భుతమైన ద్వివిధచర్య, మీరు నిద్ర పోతున్నంత సేపూ జరుగుతూనే వుంటుంది. రొంప హెచ్చుగా బాధపెట్టే, ముక్కూ, గొంతుకా, ఛాతీలలో ఉపశమనం కలుగజేస్తుంది. ఉదయానికల్లా మీ రొంప బాధాపరకు తగ్గిపోతుంది. మీరు తిరిగి ఆరోగ్యంగా ఆనందంగా వుంటారు.

విక్స్ వేపొరబ్‌ను రొంపజమకూడే ఈ ప్రాంతాలలో ఉపయోగించండి.



తీవ్రమైన రొంపలకు ఆవిరిలో విక్స్ వేపొరబ్ ఉపయోగించండి



మీద చేయవలసిందల్లా ఒక చెమ్చాడు విక్స్ వేపొరబ్ పిడుగు తున్న నీడుగల గిన్నెలో చేయడం. నెత్తిమీద, పెద్ద తువ్వాలనుగాని, దుప్పటినిగాని ముసుగు వేసుకొని వైకిలేచే ఔషధాల ఆవిరిని కొన్ని నిమిషాలలోనికి పీల్చండి. ప్రతి ఊపిరిలోను ఈ ఔషధాల ఆవిరి బాధాకరమైన నైపడను బయటకు తీసి వేస్తుంది. ముక్కు దిబ్బడను దూరంచేస్తుంది. బాగా లోపలవున్న ఊపిరితిత్తుల భారాన్ని తొలగించి వేస్తుంది.



పొడుపుగల ఇంటి సీసా | పొదాలపు సీసా | తక్కువదరగల పన్నదబ్బా

విక్స్ వేపొరబ్

పట్టుండానికి చాలా మంచిది— పురుషులకు, స్త్రీలకు, పిల్లలకు

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్తు సం॥ మాఘ శుద్ధ అష్టమి

1964 సం॥ జనవరి 22 బుధవారం బు॥ అష్టమి రా. 10-9; అశ్విని రా. 8-18; వర్జ్యం సా. 4-30 ల 6-1 తు॥; దుర్ముహూర్తం రె. 5-19 ల. 6-1 తు॥ నవమి జనవరి 23 గురువారం గు॥ నవమి రా. 9-51; శ్రవణ సా. 6-51; శేష దుర్ముహూర్తం 6-49 తు॥; వర్జ్యం రె. 6-0 ల.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరుంకు నని సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృత్తు సం॥ మాఘ శుద్ధ అష్టమి బుధవారం

ఆరబ్ అధినేతల సభ

సమితి కార్యదర్శి ఈ మధ్య ఒక అమెరికన్ విశ్వవిద్యాలయంలో మాట్లాడుతూ ప్రపంచంలో పశ్చిమాసియా 1964లో విషమపరిస్థితులకు దారితీయవచ్చునని హెచ్చరించివున్నారు; ఇప్పుడు జోర్డాన్ నదీజలాల తగాదాపై ఏర్పడిన రవరవలు అక్కడ ఇదే పరిస్థితికి దారితీసే ధోరణిలో తయారైనాయి.

ఈ తగాదాలో తప్పెవరిదనే సమస్య ప్రధానం కాదు; సమస్యను పరిష్కరించుకోవడం ఏట్లా అన్నదే ప్రధానవిషయం. ఇందుకు ఇటీవల జరిగిన ఆరబ్ రాజ్యాధినేతల సమావేశం ఎంత వరకు సహాయకారి కాగలదనేది విచారణీయమైన అంశం.

ఈ సమావేశం మూలంగా ఆరబ్ రాజ్యాలమధ్య ఒక విధమైన ఏకీభావం కుదిరిన మాట నిజమే అయినా, అది ఒక్క ఆరబ్ జాతికే పరిమితం కావడంచేత ఆ ఒప్పందం ఎంత కాలం నిలుస్తుందనికూడా ఆలోచించుకోవలసివున్నది.

ఇజ్రేల్ పట్ల తమకున్న శత్రుభావం కారణంగా ఇప్పుడు వీరు ఈ విధంగా సమాధానానికి వచ్చారు; పూర్వంనుంచీ కూడా ఈ విరోధంవున్నది; జోర్డాన్ నదీజలాల విషయంలో తగాదా కూడా లోగడనుంచీవున్నదే. అప్పుడు అంతగా కుదరని సమైక్యభావం ఇప్పుడు కుదిరిందంటే అందుకు ఇజ్రేల్ తొందర పాటుకూడా కొంత వరకు కారణం కావచ్చునని చెప్పక తప్పదు.

ఆరబ్ రాజ్యాలమధ్య ఈ ఐకమత్యాన్ని - ఇది ఎన్నిదో చెప్పడం కష్టం - హర్షించవలసిందే కాని అతిస్వల్ప హేతువులు ఆధారంచేసుకు నిర్మించుకోవడం ఏమంత సబబుగా కన్పించదు.

జోర్డాన్ నది తగాదా వున్నదంటే దానిని సవ్యంగా పరిష్కరించుకునేమార్గం ఏమిటో ఆలోచించుకోవాలి. ఎందుచేతనంటే, అటు ఇజ్రేల్ ఇటు ఆరబ్ రాజ్యాలుకూడా ఆ నదీజలాలను అభివృద్ధి సాధనమిత్రం, వాడుకోవాలనే అనుకుంటున్నాయి. ఇజ్రేల్‌ను ఆరబ్ రాజ్యాలు గుర్తించలేదుగనుక ఆ రాజ్యం అక్కడ లేదను కొనడంవల్ల అనాలోచితమైన వ్యవసాయం, పైప్రణాళికలు వుండవు. బలప్రయోగంతో ఆ రాజ్యాన్ని హతమార్చడం గాని, దాని లేకుండా చేయడం గాని సాధ్యంకాదు. ఇజ్రేల్ ఉనికి యదార్థమైనది; తిరుగులేనిది; దీనిని ఆరబ్ రాజ్యాలు ఎప్పటికైనా గుర్తించక తప్పదు. ఆ దేశంతో సంబంధాలు పెట్టుకోవడం పెట్టుకోకపోవడం వేరు విషయం. కాని ఆ ప్రాంతం అభివృద్ధికి సంబంధించిన విషయాలలోనైనా ఏదోవిధంగా కలిసి పనిచేయడానికి పూనుకుంటే, ఇప్పుడువున్న తగాదాలు చాలావరకు పరిష్కారమై, ప్రపంచశాంతికి ఉపద్రవం కల్గిని స్థితి ఏర్పడుతుంది. ఈ విషయాన్ని ఇటు ఆరబ్ రాజ్యాలేగాక, అటు ఇజ్రేల్, ఇజ్రేల్ మిత్రులుకూడా ఎంత త్వరగా గుర్తిస్తే ప్రపంచానికి అంత మేలు.

గవర్నరు తిరుమల ప్రయాణం

హైదరాబాద్, జనవరి 20: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ్ జనవరి 30వ తిరుమల వెడతారు. ఫిబ్రవరి 1 న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వార్షిక స్నాతకోత్సవానికి అధ్యక్షతవహించి 3 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

ప్రభుత్వ ముద్రణాలయం ఉద్యోగుల ప్రదర్శనం

హైదరాబాద్, జనవరి 21: ప్రభుత్వ ముద్రణాలయం ఉద్యోగులు తమ దీర్ఘకాల కోర్కెలను ప్రభుత్వము నివారించవలసిందుకు అనుమతిగా జనవరి 25 వ తేదీ మధ్యాహ్నం 2.30 లకు సచివాలయంముందు ప్రదర్శనలు చేయనున్నారు.

పవిత్రకేశం అపహరించిన వారిపై తీసుకునే చర్య

ఒక పక్షంరోజులలో కేంద్రం ప్రకటన: ఢిల్లీలో కాశ్మీర్ నాయకుల మంతనాలు

న్యూఢిల్లీ, జనవరి 20. శ్రీనగర్‌లోని హజ్‌రత్‌బల్ మసీదునుంచి పవిత్రకేశం అపహరించబడినట్లు వేరారోపణ చేయబడినవ్యక్తి లేదా వ్యక్తులపై తీసుకోదలచిన చర్యను గూర్చి కేంద్రప్రభుత్వం తన నిర్ణయాన్ని ఒక పక్షంరోజులలో ప్రకటించగలదని నేడు ఇక్కడ అధికారరీత్యా తెలిసింది.

దొంగిలా గుర్తించిన ఆ అవశేషం అపహరణ విషయమై జరిగిన దర్యాప్తుకు ప్రస్తుతం కేంద్రప్రభుత్వానికీ కాశ్మీర్ నాయకులకూ మధ్య సడుస్తున్న సంతానాలకు ఎట్టి సంబంధం లేనుకూడా తెలియవచ్చింది.

హజ్‌రత్‌బల్ కేసు విచారణ జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలోనే జరుగుతుంది.

కేసును ఏ న్యాయస్థానానికి అప్పగించాలన్న సమస్యపై ఇంకా తుదినిర్ణయం జరుగకపోయినా, ఆ విచారణ రాష్ట్ర ప్రజలకు సంతృప్తికరంగా జరగాలని కేంద్రప్రభుత్వం భావిస్తోంది.

కేంద్ర మంత్రులతో కాశ్మీర్ నాయకుల చర్చలు

కేంద్రమంత్రులతో కాశ్మీర్ నాయకుల చర్చలు నేడుకూడా కొనసాగాయి.

శ్రీనగర్‌లోని హజ్‌రత్‌బల్ మసీదునుంచి పవిత్ర మహమ్మద్ పవిత్రకేశం అపహరించబడిన అనంతరం ఏర్పడిన పరిస్థితిని వీరు సమీక్షించారని తెలుస్తోంది.

రాష్ట్రపరిపాలనలోవున్న లోపాలను తొలగించడానికి కేంద్రమంత్రులు, రాష్ట్రనాయకులు రకరకాల సూచనలు చేసినట్లు తెలియవచ్చింది.

హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా నేటి సాయంత్రం ప్రొద్దుపోయాక సదర్—ఇ రియాసత్ డా. కరణ్‌సింగ్‌తో సమాలోచనలు జరిపారు. డా. కరణ్‌సింగ్ ఇంతకుముందువుకూడా హోంయాంమంత్రిని కలుసుకున్నారు. ఆయన ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారినిగూడా నేడు కలుసుకున్నారు.

కాశ్మీర్ మాజీప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్‌గూడా శ్రీ కృష్ణమాచారిని కలుసుకున్నారు. ఆయన కేంద్ర ఆహారమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో సైతం మంతనాలు జరిపారు.

పవిత్ర అవశేషం మళ్లీ దొరికింది కాబట్టి లోయలో పరిస్థితులను మామూలుస్థాయికి తెచ్చేందుకు తాయికక్కలా కృషిచేయాలని శ్రీ నందా కాశ్మీర్ నాయకులకు నొక్కి చెప్పినట్లు తెలిసింది.

ప్రజలకు సంపూర్ణమైన సంతృప్తికలిగే విధంగా పరిపాలనావ్యవస్థను కట్టుదిట్టం చేసేందుకు ప్రయత్నించాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ నందా లేపు, కాశ్మీర్ ప్రధాని శ్రీ షంసుద్దీన్‌ను కలుసుకుంటారు.

కాశ్మీర్ రెవెన్యూమంత్రి శ్రీ ఎం. ఎం. కౌల్, ఆహార, వ్యవసాయశాఖ మంత్రి పీర్ హియాసుద్దీన్ వెంటరాగా శ్రీ షంసుద్దీన్ నేడు ఇక్కడకు వచ్చారు.

సాయంత్రం ప్రొద్దుపోయాక శ్రీ జి. ఎం. సాదిక్, శ్రీ బి. ఎల్. డోగ్రా, మీర్‌ఖాసిమ్, రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్‌ను కలుసుకుని, రాష్ట్ర పరిపాలనను పటిష్టం చేసేందుకు కొన్ని సూచనలు చేశారు.

దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథన్‌తోనూ, శ్రీ నందాతోనూ కూడా వారు సమాలోచనలు జరిపారు. శ్రీ నందాతో వారు జరిపిన మంతనాలలో కాశ్మీర్‌కు చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ తారిఖ్ కూడా పాల్గొన్నారు.

24 నుంచి తుంబాలో తిరిగి రాకెట్ ప్రయోగం

త్రివేంద్రం, జనవరి 21: జనవరి 24 నుంచి తుంబాలో తిరిగి రాకెట్ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు అధికార ప్రకటన ఒకటి వెలువడింది.

ఈ కార్యక్రమంలో మొదటి రెండు రాకెట్లను జనవరి 24 న, జనవరి 27వ ప్రయోగిస్తారు. జనవరి 29 న మూడవ రాకెట్ ప్రయోగం జరుగుతుంది. జనవరి 31 న 4వ దాన్ని వదులుతారు.

కార్పొరేషన్‌కు ఎన్నికలు

నామినేషన్ పత్రాలకోసం రద్దీ

మద్రాస్, జన 21: కార్పొరేషన్ ఎన్నికలకు రేపటినుండి నామినేషనులు దాఖలు చేయడము ప్రారంభము గానున్నందున నామినేషను ఫారములు, ఓటర్ల జాబితాలకోసము రద్దీ ఎక్కువ అయింది.

నామినేషనులు దాఖలు చేయుటకు 22, 23, 24 తేదీలలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 వరకు గడువుపెట్టారు. పరిశీలన 25 న ఉదయం 11 నుండి జరుగుతుంది. ఉపసంహరణకు 28 వ తేదీ మధ్యాహ్నంవరకు వ్యవధి నిర్ణయించబడింది. పోలింగ్ ఫిబ్రవరి 22 న ఓట్లు లెక్కింపు 23 న జరుగుతుంది.

ఈ ఎన్నికలకు కమిషనర్ పర్యవేక్షణక్రింద సలుగురు రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు.

డివిజనులు 1 నుండి 25 వరకు రిప్పన్ భవనాలోనూ కమిషనర్ పర్సనల్ ఆసిస్టెంటు ముందు 26 నుండి 50 వరకు ఆసిస్టెంటు కమిషనర్ (ఉత్తరం) సీపుల్సుపార్కుముందు 51–75 డివిజనులకు రిపన్యా ఆఫీసరు, రిప్పన్ భవనాలు, 76–100 వరకు ఆసిస్టెంటు కమిషనర్ (దక్షిణం) రిప్పన్‌భవనం ముందు నామినేషనులు దాఖలు చేయవలసి వుంది.

దాఖలు అయిన నామినేషను పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్లు పరిశీలిస్తారు. నిరాకరించిన వానిపై కమిషనరుకు అప్పీలు పుంటుంది.

ఓట్లలెక్కింపు నాలుగు చోట్ల జరుగుతుంది.

జనవరి 23 న కవిసమ్మేళనం

న్యూఢిల్లీ, జనవరి 20: రిపబ్లిక్ డిస్తున్నవాల సందర్భంగా జనవరి 23 వ తేదీన ఢిల్లీలో కవిసమ్మేళనం జరుగుతుంది. ఈ సమ్మేళనంలో సంస్కృతం, హిందీ, తమిళం, పంజాబి, రాజస్థాన్, బ్రజ్‌భాష కవులు పాల్గొంటారు.

రెండవ టెస్ట్: బారింగ్టన్ మినహాయింపు

బొంబాయి, జనవరి 20: రేపు ఇక్కడ ప్రారంభమయ్యే రెండవ క్రికెట్ టెస్ట్‌పోటీకి ఇంగ్లండ్ జట్టునకు ఈ దిగువ 12 మంది నుంచి ఎన్నుకోవడం జరుగుతుందని ఇంగ్లండ్ జట్టు మేనేజర్ శ్రీ డి. జి. క్లార్క్ ఇవాళ వెల్లడించారు. శ్రీయుతులు: జె. కె. స్మిత్ (కెప్టన్), జె. స్టెవర్ట్, జె. బి. బోయ్, జి. జె. జాన్స్, బి. ఎల్. వైట్, జె. డి. ఎఫ్, లార్టర్, జె. ఎం. పార్క్స్, పి. జె పార్క్స్, ఎఫ్. జి. టిట్మస్, డి. విల్సన్, జె. బి. మ్యూర్మోర్, జె. జి. బింక్స్.

ఈ 12 మందిలో బారింగ్టన్ లేరు.

ప్రత్యేక రకాల ఉక్కు ఉత్పత్తి

ప్రణాళికా సంఘం కార్యక్రమం: విదేశీ ద్రవ్యం రక్షణకు చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 21: మిశ్రమ, పరిశ్రమ, ప్రత్యేకరకాల ఉక్కును దేశంలో ఉత్పత్తి చేసేందుకు ఒక కార్యక్రమాన్ని గూర్చి ప్రణాళికాసంఘం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

యంత్రాల నిర్మాణానికి, మోటార్ల ఉత్పత్తికి, ఇంకా ఇతరమైన అనేక పరిశ్రమలకు ఈ రకాల ఉక్కు చాలా అవసరం. ఇందుకు విదేశాలనుంచి యంత్రాలను, పరికరాలను, గూడా తెప్పించుకోవలసి వుంటుంది. వీటికి నిరభ్యంతరంగా దిగుమతి లైసెన్సులు ఇస్తారని తెలియవస్తున్నది.

ఈ కార్యక్రమంలో చేర్చబడిన పరిశ్రమల నిర్మాణబంధ సత్వరాభివృద్ధిని గురించి చూస్తూ వుండేందుకు ఉన్నతాధికారులతో ఒక సంఘాన్ని నియమించాలన్న ఆలోచనగూడా జరుగుతున్నది.

ప్రస్తుతం భారతదేశంలో ఈ రకమైన ఉక్కు బాగా ఉత్పత్తికావడం లేదు. దేశంలో దీని ఉత్పత్తిని అధికంచేయడానికి నాల్గు సంవత్సరాలు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకు ఏవో ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి. రెండవ ప్రణాళికలో ఈ రకం ఉక్కు ఉత్పత్తికి దుర్గాపూర్‌లో అందుకు ఏర్పాటుచేశారు. కాని ఆ ప్రాజెక్టు ప్రారంభమయేప్పటికి అవసరం అయింది. 1963 చివరలోగాని అక్కడ పని ప్రారంభంకాలేదు. ఇప్పుడు జపాను ఈ ప్రాజెక్టుకు సహాయం చేస్తున్నది.

ఈ పరిస్థితులలో దేశంలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతూ ఈ మేరకు ఉక్కు కొరత అటమటిస్తున్నాయి. దేశంలో కాపు నివ ఇట్టి ఉక్కును తెప్పించాలంటే విలువైన ద్రవ్యం చాలా వ్యయం అవుతుంది. ఏటా 60 వేల టన్నులఉక్కు ఇటువంటిది కావాలి. దేశంలోని ఈ ఉక్కును ఉత్పత్తి చేసుకుంటే, దాదాపు 20 కోట్ల రూపాయల విదేశీద్రవ్యం ఆదాఅవుతుందని అభిప్రాయపడుతున్నారు.

ఇప్పుడు దేశంలో ఈ రకం ఉక్కు 1 లక్ష టన్నుల దాకా ఉపయోగంలో బడుతున్నది. 1963 లో సాగించిన సర్వేనల్ల మూడవ ప్రణాళికలోనికి ఈ రకంఉక్కు 461000 టన్నులదాకా పెరగవచ్చునని తేలింది. (ఎ.పి.ఎ.)

కానుకలు వంచిపెట్టారు.

శ్రీ సి. ఎం. గోవిందరాజులుచెట్టి సందప సమర్పణం చేశారు.

సభకు ముందుగా అతిథులకు తాంబూలాలు ఇచ్చారు. ఆ పిదప జరిగింది.

లేఖలు

తిరుమలలో బియ్యం కొరత

ఆర్యా, తిరుమలలో బియ్యంకు యాత్రికులు, పుర ప్రజలు పడు అగచాట్లు వర్ణనాతీతం. తిరుమలలో దేవస్థానం స్టోర్సునందు ఎప్పుడు విచారించినను, బియ్యం స్టాకులేదు అంటుంటారు. ఒకవేళ వారంనకు 2 రోజులు బియ్యం స్టాకు రాగలదు. ఆ స్టాకు వచ్చిన రోజుమాత్రం మనిషి ఒకటికి 3, లేక 2 సేరులు 1 కిలో 1 కి 0—96 న. పైచొప్పున ఇస్తారు. అదియు అందరికి అందుట లేదు. మరుదినం అడిగితే స్టాకు లేదు అని అంటారు. పోతే చిల్లర కొట్టుల్లో విచారించగా, మదరాసు సేరు, బియ్యం సేరు 1 కి 1—62 పైసలు 1—75 పైసలు కూడా అమ్ముతున్నారు. వీరిని అడుగ అధికారులు కానీ, ఆలోచేయువారుగాని లేరు. పేద ప్రజలు సామాన్య కుటుంబీకులు పై రేటుకు తీయలేక చాలా బాధ పడుతున్నారు. 2 నెలలుగా ఇట్లనే జరుగుచున్నది. గాన ప్రభుత్వంవారు ప్రజల కష్టములు గమనించి చౌక దిపాంపెట్టి, తగు నిర్ణయం ధరకు బియ్యం విక్రయం చేయగలరని అశిస్తున్నాం.

ఎస్. రాఘవన్, ఆర్. అన్నపూర్ణారావు (తిరుమల)

* * *

జమ్ములమడుగులో కొఠాయిలు

ఆర్యా, ఇటీవల కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము, సమ్మడుగులోని మంచినీటి కొరత నివారణకు కొన్ని కోట్ల రూపాయలు మంజూరు ప్రకటించినట్లు ప్రకటించియున్నారు. కడప జిల్లాలో జమ్ములమడుగు మూడవ పెద్ద పట్టణము. జనాభా దాదాపు 20 వేలు. చేపట్ట పరిశ్రమ ప్రముఖముగా నుండుటచే దేశము నలుమూలనుండి వ్యాపారులు వచ్చుచుందురు పెన్నానది సమీపముననే ఉన్నది. అయినను పట్టణవాసులకు మంచినీటి కొరత ఎక్కువగా నున్నది. ఊరిలోని బావులలో నీరు త్రాగుటకు పనికి రాకుండా కాలుష్యము. వైశాఖ మాసములో ప్రతి సంవత్సరము 10 రోజులు జరుగు శ్రీ వారాపుర వేంకటేశ్వరస్వామి తిరునాళకు వచ్చు దుట్టుపట్టు వేలాది తీర్థ ప్రజలకు గుక్కెడు నీరు త్రాగుటకు దొరకక పడు ప్రయాస వర్ణనాతీతము.

గనుక ఈ సదవకాశమును పురస్కరించుకొని పట్టణ ప్రముఖులు పంచాయతీ బోర్డు, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ సభ్యులు, అధికారులు ఎం. ఎల్. ఏ., ఎం. ఎల్. సి. గార్లు అవసర ప్రత్యేక 20 సంవత్సరములుగా ప్రయత్నములోనున్న కొఠాయిలు, త్వరగా ఈ పూరికి వచ్చునట్లు చేయుకోరుచున్నాను.

డా. కె. ఎల్. వి. చిదంబరరావు, (సెక్రటరీ, కోపరేటివ్ టౌన్ బ్యాంకు, జమ్ములమడుగు)

* * *

ఓడుకూరు అస్పత్రి

ఆర్యా, నెల్లూరుజిల్లా ఓడుకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఇద్దరు వార్డు లోగదులు చిల్లర పేడు నవుతున్నవైద్యులున్నను, తగిన భోషధములు సరఫరా చేయబడనందున పలువురు పేదలు బాధ చెందుచున్నారు. కనుక ఇట్టి అనుకూలతలకు ప్రభుత్వము వారు వెంటనే దృష్టిపెట్టి సరఫరాను తగిన సంతరవసం సుబ్రహ్మణ్యం (కందుకూరు)

సోవియట్ వ్యవసాయము

పరిశీలక్

(నిన్నటి తరువాయి)

ప్రతి కుటుంబం వ్యవసాయం పన్నుకింద (స్థానికంగా పాఠశాలలు, ఆరోగ్య వసతులు సమకూర్చడానికి) 600 రూబుళ్ళు, సాంస్కృతిక పన్ను (క్లబ్బులు, పత్రికలు వగైరాలకు) 50 రూబుళ్ళు, భవనాలకు (సంఖ్యనుబట్టి) భీమా పన్ను 30—50 రూబుళ్ళు, ప్రభుత్వ బుణ పత్రాలు (పెద్దలకు తలసరిని) 150—200 రూబుళ్ళు. సగటుగా చెల్లించవలసిన పీటన్నింటి మొత్తం సాలుకు 830—900 రూబుళ్ళు (రూబుల్ అనేది రష్యా నాణెము.) కమతంలో వేసిన పంటనుబట్టి ధాన్యాలు 80—100 కిలో గ్రాములు బంగాళా దుంపలు 100—150 కిలో గ్రాములు. అవులు ఉంటే ఒక్కొక్క దానికి 250 లీటర్ల పాలు. కోళ్ళు, పేకలుఉంటే 40 కిలో గ్రాముల మాంసం. గుడ్లు 150. వీనిని వస్తు రూపంలో ఇవ్వలేనప్పుడు వానికి సమానమైన సొమ్ము చెల్లించవచ్చు. పోతే మంచి ఆదాయం వచ్చే పండ్ల తోటలు వేస్తే పన్ను అధికంగా చెల్లించాలి. కనుక అలాంటి తోటలు రైతులు పెంచరు. పిల్లలు చేసప్పుడు 18 సంవత్సరాల వయస్సు మించిన ప్రతి యువతి యువకుడు సాలుకు 150 రూపాబుళ్ళు, పిల్లలు ఉన్నప్పుడు (ఇద్దరు) సాలుకు 50 రూబుళ్ళు అదనపు పన్ను కూడా రైతులు చెల్లించవలసి ఉంటుంది. ఇవి చెల్లించనప్పుడు జప్తులు, శిక్షలు మామూలు.

ఈ విధంగా సమష్టి క్షేత్రంలో పని చేసినందున నగదుగా వచ్చేది 400—500 రూబుళ్ళకాగా, రక రకాల పన్నులపింద సుమారుగా 800 రూబుళ్ళు రైతులు చెల్లించాలి. ఈ మొత్తంకోసం ధాన్యాదులు, పాలు, మాంసం, గుడ్లు, కూరగాయల విక్రయం ప్రారంభిస్తారు. ఇందులో కూడా కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. రెండు రకాల ధరలు ఉన్నాయి. రైతులనుంచి ప్రభుత్వం కొనేటప్పుడు చెల్లించే ధర కంటె, రైతులు మార్కెట్‌లో కొనవలసి వచ్చినప్పుడు చెల్లించవలసిన ధర హెచ్చుగా ఉంటుంది. ఉదాహరణకు: రైతు విధిగా సప్లయి చేయవలసిన పాలకు లిట్టర్‌కు 3—5 కోపెక్‌లు రష్యా నాణెము) చెల్లిస్తుంది. బకాయిపడిన పాలకు మార్కెట్ ధరగా లిట్టర్‌కు మూడు రూబుళ్ల ధర కడుతుంది. అలాగే మాంసానికి కిలో గ్రాముకు రైతుకు వచ్చేది 14 కోపెక్‌లు కాగా, రైతు చెల్లించవలసి వచ్చేది 8—10 రూబుళ్లు. గుడ్లకు రైతుకు వచ్చేది 1·5 కోపెక్‌కాగా, రైతు చెల్లించవలసి వచ్చేది 50—60 కోపెక్‌లుగా ఉంటుంది. ఇలాగే ధాన్యాదుల ధరలు కూడా. వీనిని అమ్మడానికి సమష్టి వ్యవసాయ క్షేత్రాలలోని ప్రభుత్వ దుకాణాలు, డిపోలు మిగతా మలొక మార్గంలేదు. అయినా కొందరు రైతులు సమీపంలోని రైలు స్టేషనులకు వెళ్ళి పాలు, మీగడ, కోళ్ళు, కూరగాయలు, తినుబండారాలు వగైరాలు రైలు ప్రయాణీకులకు హెచ్చుధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటారు. వీనిని ప్రభుత్వానికి పన్నుకింద చెల్లించి, ధాన్యాలు వగైరాలు కుటుంబ ఖర్చులకు వాడుకుంటారు. ఇంకా సొమ్ము మిగిలితే దుస్తులు, గృహోపకరణాలు సంపాదించుకుంటారు.

ఇదీ స్థూలంగా సోవియట్ వ్యవసాయ వ్యవస్థ. దాని రైతుల జీవితం. అది సోషలిజమన్నా, కమ్యూనిజమన్నా వ్యవసాయ రంగం పునర్నిర్మాణానికి సమానా మాత్రం ఇదే. అయితే ఈ వ్యవస్థలోను మరికొన్ని క్లిష్ట సమస్యలు ఉన్నాయి. వాని పరిష్కారానికి రష్యాలో రకరకాల విధానాలనుసరిస్తున్నారు.

5

సోవియట్ వ్యవసాయంలో కాన వచ్చే క్లిష్ట సమస్యలు రైతులు, వారి కుటుంబ జీవితం, తదితర కష్ట నష్టాలకు సంబంధించినవికావు. అధికోత్పత్తికి సంబంధించినవి. పట్టణ ప్రజలకు చౌక ధరలకు ఆహార పదార్థాల సప్లయికి చెందినవి. అందువల్లనే 1950 నుంచి ఈ సప్లయిలు పెంచడానికి సోవియట్ ప్రభుత్వం రక రకాల చర్యలు తీసుకున్నది. వాని వివరాలు ఇవి:—

(1) 1950 లోనే అసలే పెద్దదిగావున్న సమష్టి క్షేత్రాలను విలీనంచేసి, రుగ్రాగ్రాడ్‌లు (పెద్ద వ్యవసాయ గ్రామాలు) నెలకొల్పడానికి నిశ్చయించారు. దీనితో 250 వేలుగావున్న సమష్టి, వ్యవసాయ క్షేత్రాలు 89 వేలకు తగ్గినవి. స్టాలిన్ హయాంలోనే శ్రీ క్రుశ్చేవ్ నాయకత్వాన ఈ కార్యక్రమం అమలు జరిగింది. ఆశించిన ఫలితం కలగలేదు. చివరకు దీనిని విరమించారు.

(2) ట్రాక్టరు స్టేషనులకు అదనపు సిబ్బందిని ఇచ్చి, వాని అధికారాలు పెంచారు. ట్రాక్టరు స్టేషనులు పని చేసే సమయంలో సమష్టి క్షేత్రంమీద పూర్తి అధివత్యం కార్య నిర్వాహకవర్గంనుంచి తొలగించి వేశారు. మొత్తంమీద ట్రాక్టరు స్టేషనులది పైచేయి చేశారు. ఈ స్టేషనుల పర్యేక్షణింద రాబట్టే ధాన్యం కోటాను పెంచారు. అయినా లాభం లేకపోయింది. చివరకు 1958 లో ట్రాక్టరు స్టేషనులను (బిల్లాకు రెండు మూడుగా ఉండేవి) రద్దు చేసి, సమష్టి క్షేత్రాలకు వాని అధిపత్యాన్ని పూర్తిగా అప్పగింత పెట్టారు. అంటే ట్రాక్టరు స్టేషనులు సమష్టి క్షేత్రాలలో విలీనమై పోయాయన్న మాట.

(3) 1953 లో మాలెంకోవ్ నాయకత్వాన సమష్టి క్షేత్రాలనుంచి లెవీగా తీసుకొనే ధాన్యం కోటాలను స్థిర పరచారు. రైతులు పంటలను చెల్లించే పంటల ధరలను బాగా పెంచారు. వ్యవసాయపు పన్నుల లేట్లు తగ్గించారు. సమష్టి క్షేత్రాలలో స్వేచ్ఛగా వ్యాపారం సాగడానికి అనుమతించారు. అయినా అవసరమైనంతగా అధికోత్పత్తి జరగలేదు.

(4) వ్యవసాయ యంత్రాలు, భవనాలు, రసాయనిక ఎరువులు వగైరాలమీద ప్రభుత్వం పెట్టుబడులను పెంచారు. కాని క్షేత్రాలకు అవసరమైనంతగా ఎరువులు, యంత్రాలు లభ్యం కాలేదు. ఇది కూడా అధికోత్పత్తి కృషిని దెబ్బ తీసింది.

(5) శ్రీ క్రుశ్చేవ్ నాయకత్వాన 1954 లో బంజర్లను సాగుచేసి అదనపు ధాన్యాలు పండించడానికి తలపెట్టారు. 1956 నాటికి మనూరు 690—740 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చారు. అంటే రష్యాలో విత్తనంవేసే భూమి విస్తీర్ణంలో నాల్గవ వంతును కొత్తగా సాగులోకి తెచ్చారు. విశాలమైన ప్రభుత్వ క్షేత్రాలు (సోవకోజ) ఏర్పాటు చేశారు. ట్రాక్టర్లను, ఇతర యంత్రాలను రైతు దళాలను మారుమూల ప్రాంతాలకు రైతు పంటిళ్లుగా పంపారు. భూసారం తక్కువగా ఉన్నందున, వాతావరణం అనుకూలించనందున, అనువైన విత్తనాలు జల్లనందున ఇంకా ఇతర కారణాల వల్ల కొత్తగా సాగు చేసిన ఈ బంజర్లలో పెట్టుబడికి తగిన పంట రాలేదు.

(6) సమష్టి క్షేత్రాలలోను, వ్యయసేటు తోట కమతాలలోను తీసుకొనే పంటల కోటాలను తగ్గించారు. వ్యయసేటు కమతాలకు పనూళ్ళు కొన్ని సందర్భాలలో పూర్తిగా విరమించారు. కోటాకుమించి ఇచ్చే ధాన్యాలకు హెచ్చు ధరలు చెల్లించే పద్ధతి ప్రవేశపెట్టారు. చివరకు 1962 లో మాంసం, గుడ్లు, మీగడ వగైరాల చిల్లర ధరలు నూటికి 30 వంతులు, సమష్టి క్షేత్రాలనుంచి వచ్చే పీటి సప్లయిల ధరలను నూటికి 35 వంతులకు పెంచి, రైతులకు ఆర్థిక మైన ప్రోత్సాహ మిచ్చారు. సమష్టి క్షేత్రాలలో రైతులు పని చేయవలసిన శ్రామిక దినాల సంఖ్యను తగ్గించారు. తక్కువ పని, ఎక్కువ ఆదాయం. సమష్టి క్షేత్రంలో తక్కువ పని. వ్యయసేటు కమతంలో ఎక్కువ పని. తద్వారా హెచ్చు ఉత్పత్తి అనే ధోరణిని పెంచారు. అయినా అవసరమైనంత అధికోత్పత్తి జరగలేదు.

(7) అమెరికాలో మొక్కజొన్న పంట ద్వారా పశుగణాభివృద్ధి జరగడంచూచి, శ్రీ క్రుశ్చేవ్ ఆ పద్ధతిని రష్యాలో కూడా ప్రవేశపెట్టాడు. మొక్కజొన్న వేసిన మేరకు ఇతర ధాన్యాల ఉత్పత్తి తగ్గింది. వాతావరణం అనుకూలించనందున మొక్కజొన్న పంట కూడా దెబ్బతినిపోయి, లక్ష్యించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయింది.

ఈ విధంగా రష్యాలో అధికాహారోత్పత్తికిగాను 1950 నుంచి రక రకాల ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. కాని పెరుగుతున్న జనాభాకు, పారిశ్రామిక వర్గానికు తగినంతగా ఆహార పదార్థాలు సమకూరుట జరగలేదు. సోవియట్ వ్యవసాయంలో స్థబ్దత ఎంతగా ఏర్పడింది క్రింది ఉత్పత్తుల జాబితానుబట్టి తెలుసుకోవచ్చు: (ధాన్యాలు, మిలియనుల టన్నులు. గుడ్లు బిలియనులు)

	1958	1959	1960	1961
గోధుమలు	76.60	69.10	64.30	66.20
జొన్నలు	16.70	12.00	18.70	24.10
వత్తి	4.30	4.60	4.30	4·50
సుగర్ బీట్	54.40	43. 9	57.70	52.50
ఉన్ని	0.32	0.36	0.36	0.37
పాలు	58.70	61.70	61.70	62.50
గుడ్లు	23.00	25.60	27.40	28.90

సోవియట్ వ్యవసాయాభివృద్ధి ఈ తీరునఉన్నది. కమ్యూనిస్టు ప్రభుత్వం ఎన్ని విధానాలను అనుసరించినా తనకు సరిపోగల వ్యవసాయోత్పత్తులను సాధించిన్న వ్యవసాయంనుంచి పొందలేకపోతున్నది. అందువల్ల ఇప్పుడు పరోక్ష కొత్త మార్గాన్ని అవలంభించ దలచున్నది. అది రసాయనిక ఎరువులను విరివిగా వినియోగించి, పంటలను హెచ్చుగా పండించడం. నిజానికి ఈ విధానం రష్యాకు కొత్తకాదు. కెమికల్ పరిశ్రమ అభివృద్ధికి పూర్వమునుంచి కృషి జరుగుతున్నది. కాగా అనుకున్న ప్రకారం ఈ ఫ్యాక్టరీల నిర్మాణమై ఎరువుల సప్లయి జరగడంలేదు. 1958 లో ప్రారంభించిన ఫ్యాక్టరీలలో ఇప్పటికి 15 మాత్రమే పూర్తి అయినాయి. 125 కు ఇంకా పక్కా కాలు సిద్ధం కాలేదు. అందువల్ల వెనకబడివున్న ఈ ఫ్యాక్టరీల పనిని ఇప్పుడు తీరుగా పూర్తి చేయ దలచున్నారు.

ఈ సందర్భంలోనే మరొక సంగతి కూడా గుర్తించాలి. సోవియట్ ప్రభుత్వానికి భారీ పరిశ్రమల

14 వేల నిర్వాసులు తిరిగి కలకత్తాకు రాక

'మామూలు పరిస్థితి పూర్తిగా నెలకొనేవరకు సైన్యం పోదు'

కలకత్తా, జనవరి 20:

కలకత్తా నగరంలోను 24 పరగణాలు, హౌడియాబిల్డాలలోను పరిస్థితి అంతా శాంతంగా ఉన్నట్లు ఒక వార్తలు వస్తూ వుండగా ఖుటీపరి అల్లర్లకు నగరంనుంచి ఖాలీచేసి పోయిన నిర్వాసులలో నిన్న సాయంత్రంవరకు మొత్తం 14353 మంది తమ గృహాలకు తిరిగి వచ్చారు.

లూటీ చేయబడిన ఆస్తిలో రు 80 వేల పైచిలుకు విలువగల ఆస్తి తిరిగి స్వాధీన మైనట్లు పోలీసులు చెప్పారు. లూటీలు జరిపారనే ఆరోపణలపై 146 మంది అరెస్టు చేయబడ్డారు.

నగరంలో మామూలు పరిస్థితి పూర్తిగా ఏర్పడేవరకు సైన్యాన్ని ఉపసంహరించటం జరుగదని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ రాత్రి విలేకరులతో మాట్లాడుతూ విశదం చేశారు.

నగరంలో రేపటినుంచి కర్ఫ్యూ విధించబడిన ప్రాంతాలన్నిటిలోను కర్ఫ్యూ మరికొంత తగ్గించబడుతుందని (రాత్రి 10 గంటలనుంచి తెల్లవారుఝామున 4 గంటల వరకు) ఆయన తెలిపారు.

పోలీసు చర్యలో మరణించిన 39 మందిలో మరో 104 మంది యీ అల్లర్లలో ప్రాణాలు కోల్పోయారని శ్రీ సేన్ చెప్పారు.

పోలీసులు కలకత్తాలో యింతవరకు 6632 మందిని అరెస్టు చేశారు.

సహాయ చర్యలను వివరిస్తూ మధ్యాహ్నం 14 వేలమందికి వండిన ఆహారాన్ని పంచిపెట్టటం జరుగుతున్నదనీ దాదాపు 90 వేలమందికి రేషన్లు యివ్వబడుతున్నాయనీ ఆయన తెలియజేశారు.

అమెరికా ఆర్థికస్థితి

నిరుద్యోగులు 40 లక్షలు

వాషింగ్టన్, జనవరి 20: "అమెరికా ఆర్థికపరిస్థితి ఎన్నడూలేనంత అద్భుతంగా ఉంది, కాని నిరుద్యోగుల సంఖ్య 40 లక్షల వరకు ఉండటంచేత ఆర్థికపరిస్థితి బాగా ఉందన్న సంతోషం లేకుండా పోతోంది" అని అమెరికా అధ్యక్షుడు దేశఆర్థిక పరిస్థితి గురించి కాంగ్రెస్‌కు ఇవాళ పంపిన వార్షిక సందేశంలో పేర్కొన్నారు.

జాన్సన్ తమ సందేశంలో ఇంకా ఇలా అన్నారు: "ఉత్పత్తి విషయంలో కొత్త రికార్డులు సాధించినంత మాత్రాన సరిపోదు. నిరుద్యోగులు 40 లక్షల మంది ఉన్నారు. మూటికి 13 మంది ఫ్యాక్టరీలలో కొంత పని స్తబ్దంగా ఉన్నందువల్ల నిరుద్యోగులై నవారు. ఈ పరిస్థితి సహించరానిది. మన ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోగలమా లేదా అన్నదే ఇప్పుడు మనల్ని అగ్నిపరీక్షల ఎదుర్కొంటున్న సమస్య "ఈ పరీక్షలను మనం ఇంకా ఎదుర్కోలేదు. ఏదో ఎత్తయిన ప్రదేశం ఎక్కామంటే, శిఖరాగ్రాన్ని ఎక్కినట్లుగా అనుకోరాదు."

ఒక సంవత్సరం క్రితం పన్నులు తగ్గించడానికి కీ. శ. కెనెడి పంపిన ప్రతిపాదనలకు వెంటనే అమోదించి చట్టంచేయాలని శ్రీ జాన్సన్ ఈ సందేశంలో ఆర్థించారు.

"వ్యక్తులపైనా, కంపెనీలపైన పన్నుల తగ్గింపు మొత్తం సాలీనా 1100 కోట్ల డాలర్లు ఉండవచ్చు. ఇలా ఇంత మొత్తం తగ్గించినట్లయితే జాతీయ ఉత్పత్తి, లాభాలు పెరిగి నిరుద్యోగం బాగా తగ్గిపోగలదు. పన్నుల తగ్గింపు ప్రతిపాదనలను చట్టంగా రూపొందించలేక పోయినట్లయితే, పెట్టుకున్న ఆశలన్నీ నిరాశలై పోతాయి. ప్రవర్తమానంగా ఉన్న ఆర్థిక పరిస్థితి, ఆర్థిక మాంద్యంగా మారిపోవచ్చు" అని జాన్సన్ హెచ్చరించారు.



మద్రాసులో ఆదివారంనాడు వివేకానందస్వామి విగ్రహాన్ని ఎగ్మూరునుంచి ఊరేగింపుగా భజనలుచేస్తూ సముద్రం ఒడ్డునవున్న వివేకానంద భవనంవరకు తీసుకువచ్చారు. ప్రధాని నెహ్రూ అస్వస్థతవల్ల రానికారణంగా ఈ విగ్రహావిష్కరణ వాయిదా పడింది.

పోలీసులకు గృహవసతి

హోంమంత్రి వివరణ

హైదరాబాద్, జనవరి 20: రాష్ట్రంలో పోలీసు ఉద్యోగం సిబ్బందికి గృహనిర్మాణ పథకాలు త్వరితగతిని అమలుచేయటానికి కేంద్రం నుంచి అదనంగా నిధులు పొందటానికి ప్రయత్నిస్తున్నట్లు హోంమంత్రి మీర్‌మహమ్మద్ అలీఖాన్ అన్నారు.

పోలీసు జవానులకు, అధికారులకూ అందరికీ పరిమైన గృహవసతి కల్పించాలంటే కనీసం 10 కోట్ల రూపాయలు అవసరం. సాయుధ పోలీసు సిబ్బంది కి సంబంధించినంత వరకూ గృహవసతి సంతృప్తికరంగానే వుంది. సాధారణ పోలీసుసిబ్బంది విషయమే ప్రత్యేక శ్రద్ధతో చూడవలసివుంది. ఈ సంవత్సరం ఇందుకై 30 లక్షలు ఖర్చుచేస్తున్నాము. కాని అది చాలదు. అందుచేత కేంద్రాన్ని అదనపు సొమ్ముకోసం అడుగదలిచాము. అనిమంత్రి అన్నారు.

పరిషత్తుల, సమితుల ఉద్యోగులకు వైద్యసౌకర్యాలు

నెల్లూరు, జనవరి 20: ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తూన్నట్లుగానే జిల్లా పరిషత్తులలోనూ, పంచాయతీ సమితులలోనూ 300/-ల లోపు జీతంగల ఉద్యోగులకు ఉచిత వైద్యసౌకర్యాలు కల్పించవలసిందిగా రాష్ట్రంలో అన్ని జిల్లా పరిషత్తులకు, సమితులకు ప్రభుత్వం ఉత్తర్వులు పంపింది. (స్వ. వి.)

గోవా దుక్కాఇనుము కర్మాగారం

పాంజిమ్, జనవరి 20: గోవాలో వెలకొల్పదలచుకున్న దుక్కాఇనుము కర్మాగారం ఉత్పత్తి శక్తిని పాలకు లక్ష టన్నులనుంచి 3 లక్షల టన్నులకు కేంద్రప్రభుత్వం పెంచినట్లు తెలుస్తున్నది. జర్మనీ సహకారంతో ఒక గోవా సంస్థ ఈ కర్మాగారాన్ని నిర్మించబోతున్నది.

రోడ్డురవాణా సంస్థలో అక్రమాలకు నిరసన

హైదరాబాదు శాఖ సిబ్బంది సంఘ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 20: "నిబంధనలను తోసిపుచ్చి పరిశ్రమకు హానికలిగేవిధంగా" రోడ్డురవాణాసంస్థ ప్రమోషన్లు, నియామకాలు చేసినందుకు నిరసనగా సమ్మె జరుపవలసిందిగా కార్మికులను కోరాలని ఆ సంస్థ నగరశాఖ ఉద్యోగుల సంఘంతాలూకు కౌన్సిల్, రాష్ట్ర సంఘానికి తీవ్రగ్రీవంగా సిఫార్సు చేసింది.

తమ కోరికలను సాధించేందుకు జనవరి 28 వ తేదీనుంచి నిరవధికంగా నిరాహారదీక్ష సాగించవలసిందని శాఖ నాయకులను ఈ తీర్మానం ఆదేశించింది.

శ్రీశైలోద్ధరణసంఘం కృషి: పిడతల రంగారెడ్డి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 20: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున దేవాలయపు ఉద్ధరణ సంఘం దేవాదాయశాఖ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య కార్యాలయంలో మొన్న సమావేశమై శ్రీశైలోద్ధరణ నిధికి 12,12,810 రూపాయలు యిచ్చిన దాతలను, ఆంధ్రపత్రికద్వారా రు 121,167.50 భక్తులు యిచ్చిన నిధిని అందిచ్చిన ఆంధ్రపత్రికాధిపతులను అభినందిస్తూ వారికి ధన్యవాదాలు తెల్పారు.

జీర్ణోద్ధరణ సంఘాధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, శ్రీశైల దేవాలయ కార్యనిర్వాహకోద్యోగి శ్రీ పి. సీతారామయ్య, రాజా వి. పన్నాలాల్ పిటీ, శ్రీయుతులు వి. రామానుజస్వామి, కె. నూర్యనారాయణ, జె. వొక్కారావు, చిట్టా వెంకటస్వామి, కె. ఆదికేశవులు నాయుడు, ఎస్. సత్యనారాయణం, వీర మల్లప్ప, ప్రత్యేక అహ్వానంపై శ్రీ అనుముల రామనాథశాస్త్రి ప్రభృతులు హాజరైనారు.

ఇంతవరకు ఉద్ధరణ సంఘం చేసిన కృషిని తొలుత దేవాదాయశాఖ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య వివరించారు. అందులో ఇలా చెప్పారు: 'ఈ నిధికి దేవాదాయ ధర్మ సంస్థల నుంచి రు. 9,16,887, ఇతర సంస్థల నుంచి రు. 11,388.07, ప్రజలనుంచి రు. 24,599.80, ఆంధ్ర ప్రదేశ్ మతాదాయ సంస్థల డైరక్టర్ నుంచి రు. 67,802, ఆంధ్రపత్రిక ద్వారా విరాళాలు రు. 1,21,167.50 వసూలైనవి. దీనికి వడ్డీ రు. 70,966.55 వచ్చింది. ఇందులో ఇంకా అన్నవరం దేవస్థానంనుంచి వీభై వేలు, వేములవాడ దేవస్థానం నుంచి యాభై వేలు రావలసిఉన్నది. ఇందులో రెండులక్షల యాభై వేలు శ్రీశైల దేవాలయ కార్య నిర్వహణాధికారికి మరమ్మత్తులకు యివ్వబడింది. ఒక లక్షరూపాయలు పాన్నూరు భావనారాయణస్వామి దేవస్థానం వారు యిచ్చినది సత్రం కట్టించడానికి యివ్వబడింది. ఇందుకు కృషిచేసిన వారందరికీ ధన్యవాదాలు తెల్పుతున్నాం.'

ఇంతవరకు జరిగిన కృషిని సంఘ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి వివరిస్తూ నంది మండపం పునర్నిర్మాణానికి రు 44,900 రూపాయలు, శ్రీ మల్లికార్జున స్వామి గర్భాలయం మరమ్మత్తులవనికి రు 10,000 ముఖ మండప స్తంభాల ఉద్ధరణకు రు 21,000 సాక్షి గణపతికి రు 4826 శ్రీ భ్రమరాంబ శ్రీ మల్లికార్జున దేవాలయంలో చలువరాళ్లు పరవడానికి రు 13,240 లు బంగారు నీరు పూతకు కలశానికి రు 8050 లు వ్యయం అయినవి. కళ్యాణమండపానికి రు 2200 అయినది. ఇంకా ఎంతో పనిజరుగవలసి ఉన్నది. గోపురాదులను పునరుద్ధరించాలి.

ప్రభుత్వం వారు ఉద్ధరణ సంఘం సలహా లేకుండా ప్రవీణుల సంఘాన్ని వేశారు. ఉన్న నిబంధనల సవరణ సమంజసంగాలేదు. ఉద్ధరణ సంఘం ప్రవీణుల సంఘానికి లోబడి ఉండాలా, లేక ప్రవీణుల సంఘం ఉద్ధరణ సంఘంతో నిమిత్తంలేకుండా వ్యవహరిస్తుందా అనేది ప్రభుత్వంతో సంప్రతించి సంఘంయొక్క గౌరవ ప్రపత్తులకు భంగంలేకుండా చూస్తాను. భక్తులు ఉద్ధరణకార్యం పూర్తి అయ్యేవరకు విరాళాలు యివ్వవచ్చు.'

తర్వాత కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ పిడతల రంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ రాజా పన్నాలాల్ పిటీ ఎన్నికైనారు. సభ్యులుగా శ్రీయుతులు పైడి లక్ష్మయ్య, వి. రామానుజస్వామి, ఎస్. సత్యనారాయణ గుప్తా, కె. నూర్యనారాయణ గుప్తా, చిట్టా వెంకటస్వామి ఎన్నికైనారు.

జీర్ణోద్ధరణ సంఘ స్థాయిగూర్చి ప్రభుత్వంతో సంప్రతింపులకు అధ్యక్షులకు కార్యవర్గం వారు అధికారం యిచ్చారు. కార్యవర్గం తొలి సమావేశం ఫిబ్రవరి 10 సాయంత్రం నాలుగు గంటలకు శ్రీశైలంలో జరుతుంది.

సాహిత్య, నాటక, లలితకళా అకాడమీలకు ప్రత్యేక భవనం

రవీంద్రభారతి ఆవరణంలో నిర్మాణానికి ఏర్పాట్లు: స్థలం ఉచితం: కేంద్రం సహాయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైద్రాబాదు, జనవరి 19: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ లలితకళా అకాడమీ, సంగీత - నాటక అకాడమీలకు ప్రత్యేక భవన నిర్మాణంకోసం ప్రయత్నం జరుగుతోంది. రాజధానిలోని రవీంద్ర భారతి ఆవరణలో ఈ భవనాన్ని నిర్మించవలెనని ఈ మూడు అకాడమీల కార్యదర్శులు సమావేశమై నిర్ణయించుకున్నారు.

ఈ విషయాన్ని రాష్ట్రసాహిత్య అకాడమీ కార్యదర్శి తమ నివేదికలో వెల్లడిచేశారు. ఈ విషయమై ఆయన ఇందులో ఇంకా ఇట్లా పేర్కొన్నారు.

"రవీంద్ర భారతి ఆవరణములో ఈ భవన నిర్మాణమునకు స్థలమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచితముగా ఇస్తున్నది. కేంద్ర ప్రభుత్వము ప్రస్తుతము ఇందుకొరకు 1 లక్ష రూపాయలు మంజూరు చేసినది. మూడు అకాడమీలు కలిసి మరొక లక్షరూపాయలు ఇవ్వవలెనని చేసిన నిర్ణయము ప్రకారము సాహిత్య అకాడమీ తనభాగమైన నలుబదివేల రూపాయలు ఇచ్చుటకు నిర్ణయించింది. ప్రస్తుతము భవనానికి ప్లానులుగూడా తయారైనవి. రాష్ట్రప్రభుత్వ 'ఆర్కిటెక్ట్' సలహాతో తీసినప్లానులను అమోదించి భవననిర్మాణ కార్యక్రమములను పర్యవేక్షించు బాధ్యత ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ కార్యదర్శి అయిన శ్రీ ఎల్. ఎన్. గుప్తగారికి అప్పగించబడినది. 1964-65 ఆర్థిక సంవత్సరము పూర్తివరకు అకాడమీ కార్యాలయమును యీ నూతన భవనములోనికి మార్చు సదుపాయము కలుగ గలదని విశ్వసించుచున్నాను."

అకాడమీ ఉపాధ్యక్షుడు శివశంకరస్వామి ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాదు, జనవరి 20: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులుగా శ్రీ ఎల్లా వజ్జల శివశంకరస్వామిని సర్వసభ్య సమావేశము ఎన్నుకున్నది. అస్థానకవి శ్రీ కాశీ కృష్ణమాచార్యను సభ్యునిగా చేర్చుకున్నారు.

ఆధునిక తెలుగు సాహిత్యాభివృద్ధికి తగు ప్రతిపాదనలు సూచించడానికి ఒక సంఘాన్ని నియమించాలని తీర్మానించారు.

శ్రీ గురజాడవారి కన్యాశుల్కముపై విమర్శన గ్రంథాన్ని ఒకదాన్ని ప్రకటించాలని నిర్ణయించారు. దానితోపాటు వ్యాఖ్యానాన్ని ఒకదాన్నిగూడా మరొక ప్రతి వేయాలని అనుకున్నారు.

ప్రూఫ్ నిఘంటువుపై ఇంతవరకు జరిగినటువంటి కృషిని సమీక్షించాక ఈ విషయమై నిర్ణయాన్ని అధ్యక్షులకు వదిలివేశారు.

ప్రామాణికమైన నిఘంటువును ప్రచురించాలని అభిప్రాయపడ్డారు.

అకాడమీ ప్రచురణల విషయంలో సభ్యులు వ్రాతపూర్వకముగా పంపించాలని అధ్యక్షులు సూచించారు.

అకాడమీ కార్యాలయ భవన నిర్మాణం పని శ్రీ ఎల్. ఎన్. గుప్తాకు అప్పగించారు. విద్యాశాఖ ఆర్థిక సలహాదారుడు శ్రీ రజ్వీ అకాడమీ కోశాధికారిగా వుంటారు.

డా॥ గోపాల రెడ్డికి ప్రెస్ క్లబ్ సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20: డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైన సందర్భంగా ఆయనకు, నిన్న సాయంత్రం రాష్ట్ర పత్రికారచయితల సంఘ ఆధ్వర్యంలో నడపబడుతున్న ప్రెస్ క్లబ్‌వారు సన్మానం ఏర్పాటుచేశారు.

డాక్టర్ గోపాలరెడ్డి, శ్రీయుతులు స్వామి శివశంకరులు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, పాలగుమ్మి పద్మరాజు, నోరి నరసింహ శాస్త్రి, దేవులపల్లి రామానుజరావు, కె. వి. గోపాలస్వామి, గిడుగు సీతాపతి, బాలాంత్రపు రజనీకాంతరావు, పైడిపాటి సుబ్బరామ శాస్త్రి, తుమ్మల వెంకటరామయ్య, పోతుకూచి సాంబశివరావు ప్రభృతులు, జంట నగరాలలోని పత్రికా రచయితలు పలువురు హాజరైనారు.

ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ జి. ఎస్. పరదాచారి సదస్యులకు స్వాగతం పలికారు.

డాక్టర్ గోపాలరెడ్డి మాట్లాడుతూ ప్రామాణికమైన వ్యావహారిక భాష క్రమేణా ఒక నిశ్చితమైన రూపం తీసుకుంటుందని, ఈ సందర్భంలో పత్రికలు, రేడియోలు పినిమాలు ప్రముఖంగా ప్రాంతపదాన్నుపయోగిస్తున్నారని అన్నారు. అయితే ఈ విషయంలో ఎక్కువగా కృష్ణాజిల్లాభాష మిక్కుటంగా పాదుకుంటున్నదని తమ అభిప్రాయమని ఆయన అన్నారు.

పారిభాషిక పదజాలం విషయంలో ప్రామాణికతను సాధించడం అత్యంత అవసరమేనని అంటూ శ్రీ రెడ్డి వివిధ మండలాలలో ఉపయోగించే భాషా విభేదాలుకూడా తెలుగు భాషకు ఒక వింతసోయగాన్ని, ఆదరాన్ని చేకూరుస్తాయని వక్కాణించారు. ప్రామాణికమైన పదజాలాన్ని రూపొందింపచేయడానికై పత్రికలవారు, రేడియోవారు తదితర ప్రచార సాధనా సంస్థలకు చెందినవారు ఒక సదస్సును ఏర్పాటుచేసి, ఈ విషయాన్ని చర్చించడం సముచితంగా ఉండగలదని ఆయన సూచించారు.

పలువురు ఈ విషయంలో తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ మాట్లాడారు.

దాదాపు గంటసేపు నడచిన ఈ రచయితల గోష్ఠి ఎంతో విజ్ఞానదాయకంగాను, ఉల్లాసకరంగాను జరిగింది.

ఆరుగురు హిందూ మహాసభ సభ్యుల అరెస్టు

మధ్యప్రదేశ్ ప్రభుత్వచర్య

గ్వాలియర్, జనవరి 19: దేశరక్షణ నిబంధనల క్రింద నేడు ఇక్కడ ఆరుగురు హిందూ మహాసభ కార్యకర్తలను నిర్బంధించారు.

అరెస్టు అయిన వారిలో మధ్యప్రదేశ్ హిందూమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వృసిన్హాజోషీ, నిర్వహణ కార్యదర్శి శ్రీ గంగాధర్ దంద్వాటే, కోశాధికారి శ్రీ ఖేమ్‌చంద్ ఆర్యా, స్థానికశాఖ అధ్యక్షుడు శ్రీ గులాబ్‌చంద్ బన్సాల్ ఉన్నారు.

ఈ పురపాలకసంఘ సరిహద్దులలో నేటి నుంచి వారంరోజులవరకూ సభలు, ఊరేగింపులు నిషేధిస్తూ గ్వాలియర్ జిల్లా మేజస్ట్రేట్ ఇంతకు మునుపే ఒక ఉత్తర్వుజారీ చేశారు.

బర్మా విదేశాంగ మంత్రితో భుట్టో చర్చలు

రంగూన్, జనవరి 19: ప్రస్తుతం బర్మాలో పర్యటిస్తున్న పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో, బర్మా విదేశాంగమంత్రి ఉథిహ్‌తో అర్కాన్ కోస్తాలోని గసాపిరద్ద గతరాత్రి, నేటిఉదయం సమాలోచనలు జరిపారు.

స్నేహపూర్వక వాతావరణంలో ఈ చర్చలు మొత్తం మూడు గంటలపాటు కొనసాగాయని తెలుస్తోంది.

రాజధాని వార్తలు

ప్రభుత్వ సంస్థల్లోని కార్మికుల వేతనాలు

పెంచాలని వేదుల విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 19: ధరల పెరుగుదల దృష్ట్యా సార్వత్రికంగా ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మికుల వేతనాలను పెంచాలని, కనీస వేతనాలను 33 1/3 శాతం పెంచాలని భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్, కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు నేడు రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జీవనమాచికి సంబంధించిన వేతన నిర్ణయ సంఘం సూత్రాన్ని సవరించటానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినందుకు ఆయన హర్షాన్ని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అడుగుజాడల్లో నడిచి రాష్ట్రంలోని కార్మికులకు న్యాయాన్ని చేకూర్చాలని ఆయన కోరారు. ప్రభుత్వసంస్థల్లోని కార్మికుల వేతన స్వరూపాన్నిగూర్చి ప్రస్తావిస్తూ శ్రీ వేదుల, ఒక త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి విజ్ఞప్తి చేశారు.

విద్యుదాఘాతం వల్ల కూలీవాని మృతి

బొలారంలో దుర్ఘటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20: విద్యుచ్ఛక్తి శాఖ తాత్కాలికంగా నియమించిన వరసింహ అనే ఒకకూలీ నిన్న బొలారంలోని కసాయిశాల సమీపాన పనిచేస్తూ ఉండగా విద్యుదాఘాతం తగిలి మరణించాడు.

వరసింహ ఒక దీపస్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా ఈ దుర్ఘటన సంభవించినట్లు తెలుస్తోంది.

ప్రమాదం సంభవించినచోట చాలామంది జనం గుమికూడారు. బొలారం పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ గోపాలకృష్ణ వెంటనే అక్కడకువెళ్లి శవంచాయతీ జరిపించారు.

హైదరాబాదు పారిశ్రామిక ప్రదర్శనం

కేంద్రమంత్రుల ఆసక్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 20: దేశీయోత్పత్తి శాఖ సహాయమంత్రి హజర్నవిస్, కేంద్ర ప్రభుత్వ సరఫరాలశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు నిన్న క్రిక్కడ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం తిలకించారు.

ప్రదర్శన నిర్వహణసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ, తదితర సభ్యులు వారికి స్వాగతం చెప్పి, అక్కడచేసిన ఏర్పాట్లను వివరించారు.

ప్రదర్శనం ఏర్పాట్ల పట్ల మంత్రులు ఆసక్తి చూపారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సెలవు

హైదరాబాద్, జన 20: రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఈ నెల 27 వ తేదీ సోమవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సెలవు. ఈ సెలవు రోజుకు బదులుగా ఫిబ్రవరి 29 వ తేదీ శనివారం హైకోర్టు పనిచేస్తుందని రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

నెహ్రూకు సిక్కిం రాజు సందేశం

ప్రత్యేక దూతతీసుకుని వస్తున్న వైనం

గాంగ్టాక్ జనవరి 20: సిక్కిం మహారాజావద్దనుండి, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు ఒక ఉత్తరాన్ని, పుష్పగుచ్ఛాన్ని తీసుకుని, మహారాజు దూత ఒకరు ఇవాళ ఢిల్లీకి బయలుదేరారు.

ఈ ఉత్తరంలోసంగతులేమిటోతెలియలేదు. కాని శ్రీ నెహ్రూ త్వరగా స్వస్థులు కావాలంటూ, ఆకాంక్షను వెలిబుచ్చే సందేశం ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రపంచశాంతికి శ్రీ నెహ్రూచేసిన కృషిని ప్రశంసించి, ఇంకా అనేక సంవత్సరాలపాటు విజ్ఞతతో కూడుకున్న నెహ్రూ రాజకీయ నేతృత్వంలభించగలదని మహారాజు ఈసందేశంలో ఆశించినట్లుకూడా ఉన్నట్లు తెలిసింది.

శ్రీ నెహ్రూ కానుకగా పంపుతున్న పుష్పాలను మహారాజు స్వయంగా ఎంచినిర్ణయించారు. 'లేడీస్ స్లిప్పర్' అనే పేరుగల ఈ పుష్పాలు ప్రపంచంలో బహు అరుదు.

ప్రణాళిక పునఃసమీక్ష: అశోక్ మెహతా సూచన

పురోభివృద్ధికి అవరోధాలపై వివరణ

పాట్నా, జనవరి 19: ప్రణాళికలను మధ్యకాలంలో ఒకసారి పునఃపరిశీలన చేసుకోవడం, చతుర్థ ప్రణాళిక నూతన అవసరాలు దృష్టిలో, వాటిని మార్చుచేసుకోవడం అవసరమని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్‌మెహతా నొక్కివెప్పారు.

విలేకరులతో మాట్లాడుతూ వరుస క్రమ ప్రాధాన్యముల గురించి పునః ఆలోచన చేయడం జరగాలని, ఎప్పటికప్పుడు అవి నూతన రూపాన్ని ధరించేట్లుగా వాటిని శ్రద్ధగా సమీక్షించాలని కోరారు. ముడిపదార్థాలు దొరక్కపోవడం, కేటాయింపులు వాడుకోకపోవడం, సాంకేతిక పరిజ్ఞానం కొరత మున్నగు కారణాలవల్ల ప్రణాళికాబద్ధ పురోభివృద్ధికి ఆటంకం కలిగిందని, దేశ సాంకేతిక పదవదల విషయమై కృషిజరగలేదని మాచించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామిక వికేంద్రీకరణ జరగాలంటే పెద్దపరిశ్రమలు ముందుకు వచ్చి చిన్నవాటిని ప్రోత్సహించాలన్నారు.

"వీణ మీటుతున్నప్పుడు నాదం రకరకాలుగా వుండి, అద్భుతంగా, హాయిగా ఎంతో భావగర్భితంగా వీనులవిందుగా వుంటుంది. వాయిద్యంలోని స్వల్ప వ్యత్యాసాలను కూడా శ్రోతలు యిట్టే పట్టేయగలరు. ఫిలిప్స్ రేడియో బాగా, స్పష్టంగా వినిపిస్తుంది. అందుకే అదంటే నాకు చాలా యిష్టం."

వీణా విద్వాన్
యస్. బాలచందర్
వీణ వాయిద్యంలో బాలచందర్ బహు నేర్పరని ప్రసిద్ధి. శ్రవణానందంగా వారు వాయించే తీరులనుబట్టి యీ అతి ప్రాచీన వాయిద్యాన్ని ఎన్ని విధాలుగానైనా వాయించవచ్చును.

ఫిలిప్స్ ప్రపంచ ప్రఖ్యాతి బడసింది. ఫిలిప్స్ ఇన్ని క్రొత్త ఆకర్షణలుగల రేడియోలను భారత దేశంలో తయారుచేస్తున్నారు: ■ సాటిలేని 'నోవోసోనిక్' లక్షణాలు ■ ఆధునిక 'లో-లైన్' డిజైన్ ■ దేశమంతటా ఎక్కడికక్కడ డీలర్లున్నారు — ఫిలిప్స్ ఫ్యాక్టరీలలో ప్రత్యేక శిక్షణ పొందినందున సమ్మకంగా, జాగ్రత్తగా మరమ్మత్తులు చేసి మీకు తోడ్పడుతారు.

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

PHILIPS

నాణ్యతలో సాటిలేనిది ★ రకరకాల మోడల్సున్నాయి

JWTPHR-1162

బ్రిటిష్ వ్యాపార సంస్థల స్వాధీనం

ఇండొనీసియా కార్మికుల చర్య

జకర్తా, జనవరి 20: బ్రిటిష్ వారికి చెందిన ఇక్కడి యూనిలివర్ కార్పొరేషన్‌నూ, సుబాంగ్‌లోని రబ్బర్ టీ ఎస్టేట్లనూ ఇండొనీసియా కార్మిక సంఘాలు స్వాధీనం చేసుకొన్నాయి.

ఈ పథంగా బ్రిటిష్ వ్యాపార సంస్థలను స్వాధీనం చేసుకోవడమనీ, ప్రభుత్వ నిబంధనలను పాటించనందునీ కార్మిక సంఘాలకు ఇండొనీసియా తాత్కాలిక అధ్యక్షుడు డాక్టర్ జోహాన్స్ లైమెనా ఒక విజ్ఞప్తిచేశారు.

షెల్ మాతెంపెని ప్రధాన కార్యాలయం కూడా కార్మికుల ఆధీనమయిందని వదంతులు వ్యాపించాయిగాని, వాటిని ధృవపర్చుకోవటం సాధ్యంకాలేదు.

యునిలివర్ కార్పొరేషన్ డైరెక్టరు శ్రీ స్పార్జ్‌కి, కార్మికులు ఆయన గానీ, తదితర విదేశీ ఉద్యోగులుకాని ఆఫీసుకు పోవటానికి ప్రయత్నిస్తే 'రెచ్చగొట్టటం'గా ఎంచబడుతుందనీ, అది సంక్షోభానికి దారితీస్తుందనీ, టెలిఫోన్ ద్వారా చెప్పారు. యాజమాన్య వర్గానికి చెందిన బ్రిటిష్‌వారిద్దరూ జర్మన్లు పలుగురూ శ్రేయస్సోల్లో వుండటానికి నిశ్చయించుకొన్నారనీ, ఇండొనీసియా ప్రభుత్వం ఖచ్చితమైన సంబంధిత చేపడుకూ లాయి వేచివుంటారనీ శ్రీ స్పార్జ్ రాయిటర్ విలేకరికి టెలిఫోన్‌లో చెప్పారు.

రాష్ట్ర వార్తలు

ఆంధ్ర నాటకరంగం అభివృద్ధి ఆవశ్యకత

మాజీ మంత్రి శ్రీ గోపాలరెడ్డి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 17 : ఆంధ్ర నాటకరంగస్థలం సుమారు అర్ధ శతాబ్దంగా పాతపోకడలనే అనుసరిస్తున్నదనీ, ఎంతో శీఘ్రగతిని మార్పులు చెందుతున్న ప్రజల అభిరుచులకు అనుగుణంగా నాటకరంగం కూడ పరివర్తన చెందాలనీ నిన్న సాయంకాలం ఇక్కడ అరుణోదయ సంగీత నాట్య మండలి 18 వ వార్షికోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ మాజీ కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

నాటకకళ నేడు సంకీర్ణమైనదనీ, ఈ మిశ్రమపు కళను భారతీయకళగా గ్రహించెందుతున్నారనీ, అందువల్ల భారతీయ సంప్రదాయాల కనుగుణంగా ఈ కళను అభివృద్ధి పరచుకోవలసి ఉన్నదనీ శ్రీ జన్మలనుదక మాధవరాయశర్మ హెచ్చరించారు.

కొన్ని సాంస్కృతిక, కళా సంస్థలలో మాత్రం అప్పుడప్పుడు నాటక ప్రదర్శనలో కొత్త పుంతలు తొక్కుతున్నా, మన రాష్ట్రంలో బెంగాల్, మహారాష్ట్ర ముఖ్యంగు ప్రాంతాలలో మాదిరిగా వివిధ నూతన పద్ధతులను అనుసరించడంలేదని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. నాటక అకాడమీ, నాటక కళాపరిషత్తులవంటి సంస్థలు ఈ కళను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నా మంచి నాటకాలు రావడం లేదనీ, నాటక ప్రదర్శన కష్టం తున్నదనీఅన్నారు.

నాటకకళను వృద్ధి చేయడంలో సంస్థలు ఎన్నో ఇబ్బందులకు గురికావలసి వస్తోందనీ, ముఖ్యంగా ఆర్థిక కారణంగా నాటకాలను ప్రదర్శించలేని పరిస్థితి ఏర్పడినదనీ, ఈ దుస్థితి నుంచి నాటక కళను సముద్ధరించాలనీ మండలి కార్యదర్శి శ్రీ సుంకర కనకారావు చెప్పిన దానిలో శ్రీ గోపాలరెడ్డి ఏకీభవిస్తూ, ఈ పరిస్థితి పరిష్కారంకాకపోతే నాటక కళ ఎంతో దెబ్బతినగల దన్నారు.

సభకు అధ్యక్షత వహిస్తూ, నాటక ప్రదర్శనను వృత్తిగా స్వీకరించినవారు లేనందున నేడు ఈ కళ ప్రమాణం దిగజారిందనీ, కలుషితమైనదనీ మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అన్నారు. ప్రతి పట్టణంలోనూ కనీసం ఆరు వీధి ప్రదర్శనశాలలయినా నెలకొల్పాలని సూచించారు.

నాటకకళ త్రివేణీసంగమం వంటిదనీ, దీనిలో ఏ లోపం వచ్చినా నాటక కళ ప్రశంసాస్పదం కాదనీ శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి అన్నారు.

శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు కూడ మాట్లాడారు.

తొలుత ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పచ్చి పులను వెంకట సుబ్బారావు స్వాగతం చెప్పారు. మండలి అధ్యక్షుడు శ్రీ ఇంటూరి కోటేశ్వరరావు శ్రీ శిరపురపు కోటీశ్వరరావు స్వాగత పత్రాలను చదివారు.

చలన చిత్ర సంగీత దర్శకుడు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావుకు, నృత్య దర్శకుడు శ్రీ డి. వేణుగోపాల్‌కు సన్మాన పత్రాలు సమర్పించి, మండలివారు నూతనవస్త్రాలతో సత్కరించారు.

మురుగు కాల్వల మరమ్మతు

వాటిక్రింద భూముల సాగుకు ఎ. సి. షరతు

ఏలూరు, జనవరి 20 : పశ్చిమగోదావరి జిల్లాలోని మురుగుకాల్వలను పంచాయతీలుగాని, రైతులుగాని మరమ్మతుచేసే హామీని యిస్తే ఆకాల్వకు దగ్గరగావున్న 5 లేదా 5 కన్నా భూముల సాగుకు తిరిగి ఉత్తర్వులు జారీచేస్తామని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారని తెలిసింది.

మురుగుకాల్వల మరమ్మతు ని మిత్తం, వాటికి దగ్గరగావున్న దాన్నా రోకేషన్‌వున్న భూముల సాగు చేయవలదని ఉత్తర్వులు వచ్చాయి. ఈ ఉత్తర్వులవల్ల రైతులకు కలిగే ఇబ్బందులను జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాసినీడు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కలిదిండి విజయనరసింహరాజు, శ్రీ రంగరాజు, శ్రీ వైట్ల బాపన్న, శ్రీ జేగొండి వారిబాబు, శ్రీ వెక్కంటి జనార్దనరావుగారు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డివి కలుసుకొని విన్నవించారు. అందుపైని మంత్రి వారికి సానుకూలంగా చెప్పారని తెలిసింది. (స్వ. వి.)

'ఆంధ్రరత్న' స్మారకచిహ్నం

ఆర్థికమంత్రి అధ్యక్షతన స్థాపక సంఘం

గుంటూరు, జనవరి 20 : కీర్తిశేషులైన 'ఆంధ్రరత్న' శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జ్ఞాపకార్థం సముచితమైన స్మారకచిహ్నాన్ని ఒకదానిని నెలకొల్పే నిమిత్తము ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అధ్యక్షుడుగా ఒక సంఘం నిన్న యిక్కడ ఒక సంఘం ఏర్పాటు చేయబడినది.

ఈ సందర్భంగా హిందూకళాశాలలో జరిగినసభకు శ్రీ డి. పానుమంతరావు అధ్యక్షత వహించారు. సదస్సులో శ్రీ జి. వి. సుబ్బారావు, శ్రీ ఎస్. వి. శేషయ్యగార్లుకూడా వున్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశకాలంలో హైదరాబాద్‌లో మళ్లీ ఈ సంఘం (మెమోరియల్‌కమిటీ) సమావేశమవడానికి నిర్ణయించబడినది.

ఈ స్మారకసంఘం విస్తృత ప్రాతిపదికన అఖిలభారత సంఘంగా వుండాలనీ, ఆంధ్ర వీరుడు శ్రీ దుగ్గిరాల గొప్పతనానికి తగినట్లుగా స్మారకచిహ్నము ఉన్నతస్థాయిలో వుండాలనీ శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అన్నారు. సర్వశ్రీ ఎస్. వి. శేషయ్య, జి. వి. సుబ్బారావు, అయ్యంకి వెంకటరమణయ్య, టి. వి. ఎస్. చలపతిరావు, ప్రగడకోటయ్య, జి. వి. పున్నయ్య, ఎస్. కె. ప్రభాకరరావు, బాస్తి వెంకటనరసయ్య, జె. ఎస్. శాస్త్రి తదితరులు మాట్లాడుతూ శాశ్వతమైన స్మారకచిహ్నాన్ని నెలకొల్పాలన్నారు.

వివాహాలు

రాజమండ్రి, జనవరి 17 : రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణగారి దౌహిత్రుడు మద్రాసులో అడ్వకేటు డాక్టర్ కస్తూరి శేషగిరిరావు కుమారుడూ అయిన చి॥ కస్తూరి వెంకటసుబ్బారావుకూ—శ్రీ తురగా సుబ్రహ్మణ్యం కుమార్తె చి. సౌ. సుబ్బలక్ష్మి ప్రసన్నదేవికీ ఈ రోజు ఉదయం 9-45 గం. కు డా. దామెర్ల వీరరాజారావు భవనంలో వివాహము జరిగినది. రెండుమూడు జిల్లాల నుంచి ప్రముఖులు చాలమంది హాజరై దంపతులను నాశీర్వదించారు. రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, శ్రీ వి. వి. గిరి, న్యాయమూర్తి శేషాచలపతి ప్రభృతి పెద్దలు ఆశీస్సుల తంతి ద్వారా వ్రాతమూలంగా పంపారు. స్వ. వి.

* * *

కాకినాడ, జనవరి 18 : శ్రీ వి. విశ్వనాథం (కాకినాడ పట్టణ మున్సిపల్ హెల్త్ ఆఫీసరు) తన తృతీయపుత్రిక చి. సౌ. రామలక్ష్మికి, చి. సుబ్రహ్మణ్యంకు యిచ్చి గత రాత్రి అతివైభవముగా వివాహము జరిపినారు. (స్వ. వి.)



కేంద్ర నీటిపారుదలు, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డా॥ కె. ఎల్. రావు (ఎడమనుంచి రెండవవారు) జనవరి 18 న న్యూఢిల్లీలో కేంద్ర వరదనిరోధక మండలి సమావేశంలో ప్రసంగించారు. ఆయనకు ఎడమవైపున కేంద్ర వ్యవసాయశాఖమంత్రి డా॥ రాంసుభాగ్‌సింగ్ ఆసీనులైవున్నారు.

మద్యనిషేధంలో వైఫల్యం: మొరార్జీదేశాయ్ విమర్శ

కాంగ్రెస్ తీర్మానం పట్ల ప్రశంస

నాగపూర్, జనవరి 19 : కొన్ని రాష్ట్రాలలో మద్యనిషేధ విధానం మార్పుచేసే ఆలోచన సాగడంపట్ల మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడు విమర్శించారు. ఇది పరిపాలనావ్యవస్థలోను ఇతరత్రాను అవినీతిని ప్రోత్సహించే సులభమయిన మార్గమని వర్ణించారు.

"ప్రభుత్వాన్ని నడపలేకపోతే బయటకు తొలగండి. ఎలా నడపాలో నేను చూపిస్తాను. సమస్యా పరిష్కారానికి ఇది మార్గంకాదు" అని విలేకరులగోష్ఠిలో చెప్పారు. ఇంకా ఇలా అన్నారు :

"కాస్నేళ్ళక్రితం బొంబాయి ముఖ్యమంత్రి పదవిని నేను స్వీకరించినపుడు రాష్ట్ర పోలీసుబలగంలో సూరింట 90 మంది త్రాగే అలవాటు కలిగివుండేవారు. కాని ఏడాదిలో వారు ఆ అలవాటు మానుకున్నారు. ప్రభుత్వం వారిపై నిఘావేసివుండటమే దీనికి కారణం."

"నా అభిప్రాయాలను ఇతరులు ఎందుకు విసరు ? అని మీరు అడుగుతున్నారు. నిజమే. అనేకమంది పిచ్చివాళ్ళమధ్య ఒక మంచివాడు, తెలివయినవాడువుంటే అతడూ పిచ్చివాడేనని భావించడం జరుగుతుంది. నన్ను కూడా అలాగే అనవచ్చు. అదే సంతృప్తి. మంచివాళ్లు జతపడరు. కనుకనే దాదాగారి రాజ్యం పెరుగుతుంది."

"ఏ పార్టీకూడా ప్రభుత్వాన్ని బలహీనపరచడంద్వారా బలపడలేదు. అలాగే పార్టీని దెబ్బతీయడంద్వారా ప్రభుత్వమూ పటిష్ఠం కాదు. పార్టీకి తగిన అగ్రనాయకులుంటేనే దాని ప్రభావం ప్రభుత్వంపై కనిపిస్తుంది.

"అందుకే పదేళ్లు పదవి నిర్వహించినవారు పార్టీ సేవకై దిగాలని నేను సూచించాను. దేశపునర్నిర్మాణం జరుగుతున్నపుడు ఇట్టి పద్ధతి చాలా అవసరం."

"ప్రజాస్వామ్యం—సోషలిజం రెండూ విడదీయరానట్టిది. ప్రజాస్వామ్యంద్వారా రాజకీయమయిన భయాలను పోగొట్టవచ్చు. సోషలిజంద్వారా సమత, వర్గ, భేదాలను ధనికవేద తారతమ్యాలను తొలగించవచ్చు".

మద్యనిషేధ చట్టంపై ఎస్.ఐ. తిరుగుబాటు

ఈరోడ్‌లో సంఘటన

కోయంబత్తూరు, జనవరి 19: ఈ పట్టణంలోని ఆర్. ఎస్. పురం పోలీసుస్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. ఆర్జునన్‌ను, మురళి అన్న మరొక వ్యక్తిని, ఇక్కడకు సుమారు 60 మైళ్ళు దూరంలో ఉన్న ఈరోడ్‌వద్ద పోలీసులు నేటిసాయంత్రం అరెస్టు చేశారు.

నాటుసారాయి తయారుచేసి, మద్యనిషేధం చట్టాన్ని అతిక్రమించదలచినట్లు సేల్స్‌మెన్ శ్రీ అర్జునన్ నిన్న బాహాటంగా కరపత్రాలు పంచిపెట్టారు.

అరెస్టు అయిన సమయంలో శ్రీ అర్జునన్ తమ ఉద్యోగ దుస్తులలో ఉన్నారు. మురళి వద్ద ఒక కుండ సారాయి తయారు చేయడానికి కావలసిన ఇతర సామగ్రులుఉన్నాయి. వారు తాము నిర్మించుకున్న స్థలానికి వెడుతుండగా పోలీసులు అరెస్టు చేశారు.

ఎర్నాకులం, జనవరి 20 : టపాకాయలకు ఉపయోగించే పదార్థాలు నిల్వచేయబడిన ఒక పెద్దులో నేటి ఉదయం ప్రేలుడు సంభవించగా ఇద్దరు మృతిచెందారు. ఒకరికి ఒళ్ళు కొంతకాలింది. ప్రేలుడు అదురుకు వారు కొంతదూరం, నెట్టివేయబడ్డారు. ప్రక్కనవున్న కట్టెల లడీతో అగ్నికి ఆహుతిఅయినది.

బానిసవ్యాపారంలో తెల్లపడుచుల ఘోరం

అనేకమంది బాలికల హత్య: 25 శవాల ఆచూకీ

మెక్సికోనగరం, జనవరి 20: గ్వానాజాటో రాష్ట్రంలో ఇద్దరు అక్కచెల్లెళ్లు నడుపుతున్న బానిసవ్యాపారం ముఠా ఒకటి అనేకమంది బాలికలను హత్యచేస్తున్నట్లు, ఇలా హత్యగావించబడిన పారి తాలూకు 25 శవాలు ఆచూకీ దొరికినట్లు ఇక్కడికి అందినవార్తల వల్ల తెలిసింది.

ఈ ఇద్దరు అక్కచెల్లెళ్ళు తెల్లవాళ్ళు. తమ వద్ద బానిసలుగా ఉన్న బాలికలో ఎవరైనా జబ్బు పడ్డప్పుడు, లేదా తమతో సహకరించనిరాకరించినప్పుడు, ఆ బాలికలను చంపించి వేస్తున్నారట.

తిండిలేక మాడ్చో, లేక చావచితుకకొట్టో ప్రాణాలుతీసి, శవాలను స్వంత శ్మశానవాటికలో పూడ్చిపెడుతున్నారని, ఈ ముఠానుండి పోలీసులచేత రక్షింపబడిన 19 మంది బాలికలు చెప్పడించారు.

ఈ అక్కచెల్లెండ్రిద్దరిని పోలీసులు అరెస్టుచేశారు వీరితోపాటు శవాలను పూడ్చిపెట్టడానికి గోతులుత్రవ్వినవారినికూడ అరెస్టుచేశారు. ఇలా ఈ అక్కచెల్లెండ్ర ఘాతుకం మూలంగా చనిపోయినవారి సంఖ్య వంద దాకా ఉండవచ్చునని ఒక వార్తాపత్రిక వ్రాసింది.

ఈవారంలో కేంద్రానికి బోనస్‌సంఘం నివేదిక

బొంబాయి, జనవరి 20 : బోనస్‌సంఘం నివేదిక ఈ వారాంతంలోగా కేంద్రప్రభుత్వానికి సమర్పింపబడుతుందని బోనస్‌సంఘం కార్యాలయం ప్రకటించింది.

నివేదిక ప్రముఖ సిఫార్సు లన్నింటి విషయంలో సభ్యుల ఏకగ్రీవాభిప్రాయాన్ని వెల్లడి చేసిందని, 'కొన్నిపరిమిత సమస్యలపై మాత్రం ఒక సభ్యుడు ఒక నిమిషంపేపు వ్యతిరేకతను వెల్లడిచేశారని తెలుస్తున్నది.

సైప్రస్ నాయకులతో సమితి ప్రతినిధిబృందం

నికోషియాలోని సమితి ప్రత్యేక ప్రతినిధి నేడు క్రిస్మస్‌రోజున అల్లర్లు జరిగిన ప్రాంతాలను సందర్శించారని, సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్, ఉపాధ్యక్షుడు శ్రీ కుట్‌చక్‌తో సమాలోచనలు జరిపారని నికోషియానుండి వార్త వెలువడింది.

సమితి ప్రత్యేక ప్రతినిధి సెనర్ జోస్ రోల్జ్—బెనెట్, ఉథాంట్‌కు పరిస్థితిని గూర్చి నివేదించటానికి రేపు నికోషియానుండి న్యూయార్కుకు బయల్దేరి వెళ్తున్నట్టు వెల్లడి చేశారు.



సుందర రూప చిత్రము

ఒక మానవుని సుందరరూపమునకు చక్కగా దువ్విన ఒత్తయిన వెంట్రుకలే ఉదాహరణం. ఎల్లప్పుడు మీ వెంట్రుకలను బాగా దువ్వి మరియు కాల్కెమికోస్ హెయిర్ క్రీము ఉపయోగించి ఆకర్షవంతంగా ఉంచండి.

లయ్‌జు

ఒక దివ్యమైన హెయిర్ క్రీమ్

ది కలకత్తా కెమికల్ కంపెని లిమిటెడ్. కలకత్తా-29.

ఇండియా ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

డివిజనల్ ఆఫీసు, హైదరాబాదు.

ప్రీమియం చెల్లించుటకు పాలిసీదారులకు ఒక సరికొత్త సదుపాయం

హైదరాబాద్ కోఆపరేటివ్ ఇన్సురెన్సు సొసైటీ బిల్డింగు (మొదటి అంతస్థు) బషీర్‌బాగ్ రోడ్, హైదరాబాద్ నందు 20 జనవరి 1964 వ తేదీ సోమవారం నుండి సెంట్రలైజ్‌డ్ క్యాష్ కలెక్షన్ సెంటర్ ప్రారంభింపబడినది. కాబట్టి, మా హైదరాబాద్, సికిందరాబాద్, కైరతాబాద్ బ్రాంచి ఆఫీసులు, ఛార్మినార్ సబ్ ఆఫీసు మరియు నేరుగా ఏజెంట్ల యూనిట్‌లయందు తమ పాలిసీలు గల పాలిసీదారులందరు, తమ పాలిసీలకు చెల్లించవలసియున్న ప్రీమియములు మరియు యితర డబ్బును సరాసరి పై సెంటర్ నందుగాని, లేక యీ క్రింద తెలిపియున్న కలెక్టింగు బ్యాంకులలో దేనియందుగాని చెల్లించకోరబడుచున్నారు. పాలిసీదార్లు తమ పాలిసీల విషయమై పొందవలసిన వివరముల కన్నింటికి పై క్యాష్ కలెక్షన్ సెంటర్ ఆఫీసర్-ఇన్-ఛార్జి వారిద్వారా యికమీదనుండి పొందగోరడమైనది.

కలెక్టింగ్ బ్యాంకుల పట్టీ

1. స్టేట్ బ్యాంక్ అఫ్ హైదరాబాద్ :

సిటీ ఆఫీసులు: మెయిన్ ఆఫీసు, హైదరాబాద్, చిక్కడపల్లి, హిమయత్‌నగర్, ఉస్మానియా యూనివర్శిటి, సెక్రటేరియట్, సనత్‌నగర్, పటేల్‌గట్టి.

మఫిసిల్ బ్రాంచీలు: కాండూరు, వికారాబాద్, జోగిపేట, సంగారెడ్డి, సిద్ధిపేట, జహీరాబాద్, మెదక్.

2. స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా :

సికిందరాబాద్ (రాష్ట్రపతి రోడ్) బ్యాంక్ వీధి, హైదరాబాద్.

3. సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా:

రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్.

4. పంజాబ్ నేషనల్ బ్యాంక్:

బ్యాంక్ వీధి, హైదరాబాద్.

5. యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్:

సిద్దియాంబర్ బజార్, హైదరాబాద్, మహాత్మాగాంధి రోడ్, సికిందరాబాద్.

6. కెనరా బ్యాంక్ లిమిటెడ్:

అబిడ్ రోడ్, హైదరాబాద్.

బి. రాము, డివిజనల్ మేనేజరు.

న్యాయస్థానాలపై ప్రజలకు పూర్తి విశ్వాసం కల్గించాలి

ప్రధానన్యాయమూర్తి శ్రీచంద్రారెడ్డి ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జనవరి 20: తన ఆర్థిక, సాంఘికాది స్థితిగతులతో సంబంధము లేకుండా తనకు న్యాయస్థానాలలో సంపూర్ణమైన న్యాయము లభిస్తుందనే విశ్వాసాన్ని ప్రతి పౌరునికి న్యాయశాఖాధికారులు, న్యాయవాదులు కల్గించాలి. అని ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి మొన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక న్యాయవాదుల సంఘంవారు తమ కొసంగిన సన్మానమునకు సమాధానమిస్తూ ఆయన ఇంకా యిలాఅన్నారు.

న్యాయవాదులలోనుండే, న్యాయాధికార పదవులను ఎన్నికొనడం జరగాలని మీరు కోరినకోర్కె యిదివరకే జరుగుతున్నది. న్యాయశాఖ అధికారులను న్యాయవాదులలోనుండి తప్ప యితరులు నేరుగా వేసికొన వీలుగలదు. యితర శాఖలలో ఉద్యోగాలనుకూడా న్యాయవాదులలోనుండి వేసికోవాలన్నది నా స్వాధీనంలో లేని విషయమైనా, న్యాయవాదిస్థానం నేను అనుకాశముస్నంతవరకు, ఈ విషయమై కృషిచేస్తాను.

న్యాయవాదవృత్తిలో చేలేవారి సంఖ్య ఆ వృత్తి భరింపలేనంత హెచ్చుగా ఉన్నదనే విషయాన్ని నేనంగీకరింపలేను. ఎంతమంది చేసినా క్రొత్తవారికి, ప్రతిభగలవారికి, కష్టపడి పని చేసేవారికి స్థానం ఎన్నడూ ఉండకపోదు. సంఖ్య అధికమౌతున్నదే అనే విషయాన్ని మీ మనస్సును కలవరపర్చ నీయవద్దు. ప్రస్తుతం కౌలుదారీ చట్టముక్రింద రెవెన్యూ శాఖోద్యోగులతో ఏర్పర్చబడిన న్యాయస్థానములు చేస్తున్న పనిని, వారినుండి తగ్గించి, సాధారణ న్యాయస్థానములకు సమర్పించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మీరుతెల్పిన విషయం నాకు చాలా ఆనందం కల్గించింది. ఈ విషయమై విచారించి, నాశక్తిని యూపయోగిస్తూ ఈ విధంగా జరిగేదానికి సహాయపడడానికే వినియోగిస్తాను."

న్యాయస్థానములలో ప్రజలకు సంపూర్ణ విశ్వాసంలేనిచే, ప్రజాసామ్యము ఒక్కరోజు గూడా నిలువనేరదు. ప్రజాస్వామ్యానికి, పక్షపాతరహితములూ, సమర్థవంతములూ అయిన న్యాయస్థానములే ఆయువుపట్టు. మన రాష్ట్రంలోని న్యాయస్థానములన్నింటినీ ఈ విధంగా రూపొందించటానికి మేము చేస్తున్న కృషికి తమ అందరి సహకారమూ అడిగుతుందని ఆశిస్తున్నాను."

అంతకుముందు న్యాయవాద సంఘాధ్యక్ష కార్యదర్శులు శ్రీ నారాణి పద్మనాభం, శ్రీ రాఘవన్‌గార్లు శ్రీ చంద్రారెడ్డి దంపతులు సత్కరించారు. తరువాత సంఘము తరఫున శ్రీ చంద్రారెడ్డిగార్కి సన్మానపత్రం చదివి సమర్పించారు.

2 వ వారం సెలెక్ట్ (మద్రాసు)

ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, జానకి, గుమ్మడి, వాసంతి, ఎస్. వి. రంగారావుగారలు నటించిన

బాబూ మూవీస్ వారి

"మంచిమనసులు"

డైరెక్షన్: ఆదుర్తి సుబ్బారావు

గవర్నమెంటు ఆర్డరు నెం. 2755/14-10.63 ననుసరించి

ప్రాథమిక పాఠశాలలకు ఉపయుక్తముగ త్రివర్ణ చిత్రములతో, ఇంపైన ముద్రణములో శాస్త్రీయముగ వెలువడినది.

శ్రీ గిరిజా ఇంగ్లీషు రీడర్

క్లాసు IV (వెల రు. 0-66)

ప్రతులకు: శ్రీ గిరిజా పబ్లికేషన్సు, విజయవాడ-1

2-వ విశాఖ పారిశ్రామిక, వాణిజ్యప్రదర్శనం

విశాఖపట్నము

తేది 15-3-64 నుంచి 26-4-64 వరకు

వాణిజ్య, పారిశ్రామిక ప్రదర్శకులు, వినోద సదుపాయ కంట్రాక్టర్లు, ప్రకటనల ప్రదర్శకులు, స్టాల్సువారు పగ్గాలవా రందరూ ఈ క్రిందివారితో, వివరములకై సంప్రదించ గోరదమైనది:

11/45, మెయిన్‌రోడ్, విశాఖపట్నము-1.

శ్రీ క్రటరీ, విశాఖ ఇండస్ట్రియల్ & ఎమర్షియల్ ఎగ్జిబిషన్.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.